# విషయసూచిక


| | | |
|---|---|---|
| జీవనమంతయు... | ఛీఫ్ ఎడిటర్ | 3 |
| క్రీస్తుయేసు సేవ- | బిషప్ గొంది థియోదర్ మార్కు,నంద్యాల | 4 |
| ప్రజాపతి బలియాగం | రెవ.జె.లాజరస్, జమ్మలమడుగు | 6 |
| చిన్న ప్రార్ధన విన్న నా దేవుడు. | సిస్టర్ .సువార్త కేరి, కావలి | 9 |
| గొప్ప బాధకుడు.... | డా॥ కె. దేవిడ్‌లివింగ్‌స్టన్, మార్కాపురం | 10 |
| ఫాదర్ హయ్యర్ | ప్రొ ॥ టి.యస్.వి. ప్రసాదరావు, గుంటూరు | 12 |
| ఆగస్టు నెల ప్రశ్నలు | శ్రీ పంతగాని గ్రేషియస్, ఏలూరు | 15 |
| విశ్వాసంలో మరో మెట్టు | కొడవటికంటి | 16 |
| ఆలోచన కర్త | రత్నకుమారి హానోకు, ఇబ్రహీంపట్నం | 18 |
| ప్రయాణంలో ఓ మజిలి | రాజేంద్ర, ఒంగోలు | 20 |
| బైబిల్ యొక్క విశేషాలు | శ్రీమతి ఎ.నిర్మల మాథ్యూస్, ఒంగోలు | 21 |
| చల్లని పానియము- వేడి ఫలహారము | డా॥ లిలియన్ స్టాన్లి | 22 |
| కీ॥శే॥వై.యస్.చిన్నకొండారెడ్డి | పా॥సి.ఐజక్ వరప్రసాద్, పులివెందుల | 24 |
| అల్ఫా ఓమెగ...... | బి.ఎ. విజయం, బేస్తవారిపేట | 26 |
| యేసు కథ | కొడవటికంటి | 28 |
| ది రియల్ ఇండిపెండెన్స్.... | డా॥ యం. ఏబెల్, చెన్నై | 29 |
| న్యూస్ | హన్నాకృప డెస్క్ | 30 |



**కొడవటికంటి సామ్యేల్ రాజేంద్ర**

చీఫ్ ఎడిటర్, హన్నాకృప

పోస్ట్‌బాక్స్ - 51, డోర్ నెం.54-1-23(ఎ)

కృపాదానంవీధి, క్లాపేట, ఒంగోలు-523 001

9866716506


**సంవత్సర కానుక : రూ. 200/-**

**ప్రియపాఠకులారా మీరు పంపే కానుక 500/- మించినప్పుడే ఆన్‌లైన్‌లో వేయండి.**


# HANNA KRUPA ®

**Christian Devotional Monthly Magazine**

**సంపుటి : 10 సంచిక : 2**


ప్రభువగు యెహోవాయే నాకు బలము


Editor :

**Rev. Nathaniel R. Kodavatikanti,**
B.Th.,M.A.,M.Phil

Cell : 9908822365

Hon. Editor :

**Rev. K. Vijaya Chandra**

Pastor, Hannahkrupa Memorial Church

Bangalore

Hon. Advisor :

**Yadavalli Prasada Rao**

Pay & Accounts Officer, Warangal

Patrons :

**Dr. Y.S. Purushotham Reddy**

Superintendent, Sri Rajareddy Hospital

Pulivendula

**Bishop.Rev. Dr. M.S. Santhavardhan**

Director, Good News Messengers, Guntur

**Dr. Pikkili Hussenaiah**

Sri Parvathi Nursing Home, Besthavaripeta


ఆన్‌లైన్ అకౌంట్ నెం. : **10957294362**

బ్రాంచి నెం. : 0890 స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అకౌంట్ హోల్డర్: కె. సామ్యేల్ రాజేంద్ర, కృపాదానంవీధి, క్లాపేట, ఒంగోలు సెల్ : 9866716506

# జీవనమంతయు...



లోభము తట్టు కాక నీ శాసనములతట్టు నా హృదయము త్రిప్పుము అని **దావీదు 119 కీర్తన 36లో** అంటున్నాడు.

లోభమునకును, దేవుని శాసనములకు సంబంధం ఏమిటి? అని అనుకున్నాను. లోభులు కూడ దేవుని శాసనములను అనుసరించవచ్చు కదా అనుకున్నాను. ధనాన్ని, సంపదను కలిగి ఉండుట విషయం కాదు కాని, వాటి మీద మన మనస్సు ఎంత లగ్నమైయున్నది? వాటి వైపు మన చూపు ఏస్థాయిలో ఉన్నది?

ఇప్పుడు మనం చేస్తున్న పాపము, అది ఎప్పుడో మన హృదయంలో ప్రవేశించిన నాటనుండి దేవుడు చూస్తున్నాడు. లోభము దేవుని శాసనమును గురించి ధ్యానించనివ్వదు. దేవుని గురించి ధ్యానించనివ్వదు.

ఒక్కసారి లోభము హృదయంలో ప్రవేశిస్తే అది హృదయమంతా ఆక్రమించుకుని దేవుని శాసనములను మన హృదయములో నుండి బయటకు పంపివేస్తుంది. లోభత్వము అంతా కూడబెట్టుకున్నది. అది ఒక హాబీ. "ఈ హాబీ పది రూపాయలతో ప్రారంభమై వంద, అయిదు వందలు, వేయి, కాగితాలను తయారుచేసి లక్షలు, కోట్లు, తర్వాత ఒకటి, రెండు, పదికోట్లు, వందలకోట్లు, వేలకోట్లు ఈ విధముగా మనం చచ్చేవరకు మనకు సంతోషం లేకుండా, నెమ్మది లేకుండా," చివరికి చెరసాలపాలై నేలమీద పండుకొనేటట్లు చేస్తుంది. దేవుని శాసనము హృదయానికి నెమ్మదిని కలుగజేస్తే, లోభము వేదన కలుగజేస్తుంది. దాచిపెట్టటం లోభము. దాచిపెట్టినది మురిగిపోతుంది. లోభమునైనా, ధాతృత్వమునైనా మనం పెంచి పోషిస్తాము. ధనము మన దగ్గరకు వచ్చి, మన దగ్గర నిలబడి పోకుండా – పారుచున్న నీళ్ళవలె ధాతృత్వంలోనికి వెళ్తే ఆ ఖాళీని పూడ్చటానికి కొత్తనీరు వచ్చినట్లు దేవుడు మన యొద్దకు ధనము పంపిస్తూనే ఉంటాడు.

ఆ కొండమీద సాయంకాలం స్త్రీలు, పిల్లలు కాక షుమారు అయిదు వేలమంది పురుషులు కూర్చోని రొట్టెలు, చేపలు వారి కిష్టమైనంత మట్టుకు తిన్నారు. అక్కడ అయిదువేల మంది పురుషులు కాక ఏడువేలమంది, పదివేలమంది, ఎన్ని వేలమంది అయినా స్త్రీలు, పిల్లలు కాక ఉండి ఉంటే వారందరు తినంగా ఇంకా ముక్కలు మిగిలి ఉండేవి.

దేవుని శక్తిని బట్టి మన జీవితం నడిపించబడాలి. కాని మన ఆలోచన, మన తెలివిని బట్టి కాదు. దేవుని నడిపింపుకు లోబడి, లోభము తట్టు కాక ఆయన శాసనముల ప్రకారం మనం నడిపించబడాలి.

నిన్న గుంటూరులో శాంతవర్ధన్ గారితో మాట్లాడుతుంటే, హైదరాబాదు నుండి యాభై వేల రూపాయల చెక్కును ఆయనకు ఎవరో పంపించారు. మరో ఉత్తరంలో ఓ విశ్వాసి ఆయనకు ఉత్తరం వ్రాస్తూ, నేను చాల ఇబ్బందిలోను, ఇరుకులోను ఉన్నాను. ఏదైనా మీరు సహాయం చేస్తే వ్యాపారం చేసుకుంటాను అని ఉత్తరం వచ్చింది. తన చేతిలోని యాభైవేల రూపాయల చెక్కును ఆ ఉత్తరం వ్రాసిన వారికి పంపించారు.

"ఇప్పుడు మీరు చాల ఇబ్బందులలో డబ్బు అవసరతలో ఉన్నారు. చేతిలో డబ్బు ఎవరికో పంపించారే" అని నేను శాంతవర్ధన్ గారిని అడిగాను.

Our giving Should not be Need oriented But God - oriented. It should be Moved By God But not by our Soul అన్నాడు.

అంటే "మనం ఇచ్చునది దైవ ప్రేరేరికమై యుండాలి కాని, మన మనఃప్రేరితం కాకూడదు" అని అన్నారు.

(సశేషం)

సాక్ష్యము

# క్రీస్తు యేసు సేవలో నా అనుభవాలు 13

**బిషప్. గొంది థియోడర్ మార్కు, నంద్యాల**

అక్కడ బయటనే కనిపెట్టుకుని ఉండిన మా నాన్నగారు, గొంది అబ్రాహాము నన్ను చూచి పెద్దగా“ఫిలిప్పు! గురువు గారి దగ్గరకి వెళ్ళదాము రా!” అన్నారు. ఎందుకు నాన్న అంటే “మొదటి జీతమంతా కానుకగా ఇవ్వాలి. గురువుగారు కనిపెట్టుకుని ఉన్నారు పోదాముర!” అని అన్నారు. నేనేమి జవాబు ఇయ్యక ముందు గురువు గారి దగ్గరకు దారితీశాము. అక్కడ కనిపెట్టుకుని ఉన్న రెవ.జి.ఫిలిప్పు గురువులవారు చప్పట్లు కొడుతూ “రా తియడోర్! నేను ప్రార్ధన చేసి దీవిస్తా,రా!” అని పిలుస్తున్నారు. నాకేమి తోచలేదు. వేరే విషయం తలంచేటందుకు వ్యవధి కూడా లేదు. ఇప్పుడే కదా! నా కానుక పట్టుకుని జీతమిచ్చారు అనుకుంటూ గొర్రెవలె మా నాన్నగారి వెంట వెళ్ళాను. గురువులవారు Cassock (అంగీ) వేసుకుని కానుక పాత్రపట్టుకుని నిలుచున్నారు. నాకు దిక్కు తెలియలేదు. చెమటలు పోస్తున్నాయి. ఎట్టకేలకు కానుక వేసి కళ్ళు మూసుకుని చేతులు జోడిచుకునగా గురువుల వారు వారి హస్తము నా తలమీద బరువుగా ఉంచి, ప్రార్థించి, దీవించిరి. గురువులవారికి స్తోత్రము చేసి మా నాన్నకు చెప్పకుండా ఇంటికి వెళ్ళేటప్పటికి మా అమ్మ పూజ్యురాలు, ఎంతో వినయ విధేయత ప్రేమపూరితులైన రిబ్కామ్మ – నాయనా! బాగున్నావా? అని నవ్వుముఖంతో నా దగ్గరకు రాగానే మా నాన్నమీద ఉన్న కోపం కొంత తగ్గింది. ఇంతలో మా నాన్నగారు వచ్చి, పెద్దన్న మొదటి జీతం కానుకగా ఇచ్చారు. బాబుగారు దీవించారని మా అమ్మకు చెప్పారు. మా అమ్మ నన్ను చూచి ఐతే మందిలే నాయనా! అని నన్ను ఆదరించారు. కాని అది జరిగి ఈ నాటికి అరవై రెండు సంవత్సరాలు అయింది. ఆ చిన్న కానుక ఎన్నో రెట్లు ఫలించింది. నేను ఇచ్చింది పదకొండు రూపాయల నాలుగు అణాలు మాత్రమే! కాని నేను పొందినది పదులు కాదు, నూర్లు కాదు, వేలు అని ఎంతో వినయముతో ప్రభువు మహిమార్ధము చెప్పుచున్నాను.

**29. నీవెందుకిక్కడున్నావు? ఈ స్థలం మిలటరీ ఆధీనంలో ఉన్నది.**

1946 నుండి 1950 వరకు మేము నంద్యాలకు పది కిలోమీటర్ల దూరంలో వున్న కాకనూరు అను చిన్న గ్రామంలో సేవచేస్తూ ఉన్నాము. ఆ గ్రామంలో పోస్టాఫీసు లేదు. కాని రెండు కిలోమీటర్ల దూరంలో వున్న బండి ఆత్మకూరు అను ఇంకొక పెద్ద గ్రామంలో పోస్టాఫీసు ఉంది. అక్కడ ఒక చిన్న పోలీస్‌స్టేషన్ కూడ ఉంది. ఒక్క ఆసుపత్రి కూడ ఉంది. అప్పుడప్పుడు నేను బండి ఆత్మకూరు ఆసుపత్రికి లేదా పోస్టాఫీసుకు వెళ్ళేవాన్ని. దారిలోనే పోలీస్‌స్టేషన్ ఉంది. అక్కడ మిస్టర్ సుబ్బరావు అను ఓ ఎస్.ఐ. ఉండేవారు. బ్రాహ్మణులు, శాంతస్వభావులు. వయసులో పెద్దవారు. అప్పుడప్పుడు నేను వారితో మాటలాడేవాన్ని. ఒకసారి ఆయనను కలుసుకున్నాను. ఆ సమయాన ఒక కానిస్టేబిల్‌ను “708! ఈ పుస్తకము అట్ట అతికించ’మని బల్ల మీద ఒక చిన్న పుస్తకమును వేయగా, నేను ‘అదేం పుస్తకమండి?’ అనగా వారు ‘ఇది క్రొత్త నిబంధన. నేను ప్రతి ఉదయము, సాయంత్రము చదువుతా నండి. నాకు ఆదరణ, నడిపింపు దొరుకుతుంది. పాస్టర్‌గారు! నాకు ఒక ఇంగ్లీషు బైబిలు కావాలి. తెప్పించి ఇయ్యగలరా?’ అని అడిగారు. అప్పుడే రెండవ ప్రపంచ యుద్ధము ముగిసింది. బైబిల్లు ప్రింటు చేయలేదు. అందువల్ల బైబిల్లు దొరకడం లేదు. అందువల్ల నాకు గురువు పట్టాభిషేక సమయమున ఇయ్యబడిన ఒక మంచి ఇంగ్లీషు బైబిలు వారికి ఇచ్చివేసినాను. సంతోషంగా అంగీకరించారు.

ఆ తరువాత వారు ట్రాన్స్‌ఫర్ అయ్యారు. ఎక్కడకు వెళ్ళారో తెలియదు. మేము 1950వ సంవత్సరంలో జూన్ మాసములో ఖమ్మం ప్రాంతంలో సేవ చేయుటకు వెళ్ళాము. ఒకసారి అకస్మాత్తుగా వారు ఖమ్మం రైల్వేస్టేషన్‌లో చూచి “హలో, మిస్టర్ మార్క్! మీరెందుకు ఇక్కడ ఉన్నారు? ఇది మిలిటరి పాలనలో ఉంది. మీ ప్రయాణాల్లో మిమ్ములను

మిలిటరీ వాళ్ళు తమ క్యాంపస్‌కి తీసుకునివెళతారు. కొన్నిసార్లు నిర్దాక్షణ్యంగా కొడతారు. నంద్యాల ప్రాంతానికి తిరిగి వెళ్ళిపొండి" అని అన్నారు. "లేదండి. మేము ఇప్పుడే వచ్చాము. కనీసం రెండు మూడేండ్లయినా ఉండాలి" అన్నాను. అప్పుడు వారు "నేను ఈ ప్రాంతంలో స్పెషల్ డ్యూటీలో పోలీస్ ఇన్స్‌పెక్టర్‌గా ఉన్నాను. నీకు ఎప్పుడైనా మిలిటరీ వారి వల్ల చిక్కులు వస్తే నా పేరు చెప్పండి" అని నాకు సలహా ఇచ్చారు. రెండు మూడుసార్లు వారిపేరు చెప్పి ఎలాంటి ఇబ్బంది కలుగకుండా నా దారిన నేను వెళ్ళాను.

**30. అమ్మా! మీరు పిల్లలు గలవారు. దేవాలయపు పని ప్రారంభించవద్దని గురువుగారితో చెప్పండి.**

1957 వ సంవత్సరం జూన్ మాసంలో నంది కొట్కూరుకు సేవచేయుటకు నియమింపబడి అక్కడికి వెళ్ళాము. చాలాకాలం అక్కడ డీనరీ చైర్మన్‌గా సేవచేసిన రెవ. యం. జ్ఞానప్రకాశం గురువుల వారు దివంగతులైనందున ఏడు సంవత్సరాలు డోర్నకల్‌లో సేవచేసి తిరిగి మేము రాయలసీమ డయాసిస్‌కు పిలువబడి నందికొట్కూరు డి.సి.గా సేవచేయుటకు ప్రభువే మమ్ములను నడిపించాడు. ఎందుకనగా మేము 1950వ సంవత్సరము డోర్నకల్ డయాసిస్‌లోని ఖమ్మం సి.ఎం.ఎస్ ప్రాంతంలో సేవ చేయుటకు పంపబడి, ఏడేండ్లు అక్కడ సేవచేస్తూ ఉండగా సి.యస్.ఐ. మాడిరేటర్, రాయలసీమ డయాసిస్ బిషప్ సుమిత్ర తండ్రిగారు మమ్మును తిరిగి రాయలసీమ డయాసిస్‌కు పంపండని ఖమ్మం గ్రూప్ చైర్మెన్ రెవ. కెనాన్ ఆల్బర్ట్ హెన్రీ జాక్సన్‌గారు ఉత్తరువు పంపిరి. నన్ను అక్కడ నుండి పంపుటకు వారికి ఎంతమాత్రము ఇష్టములేదు. కానీ మాడరేటర్ గారి మాట నిరాకరించుటకు ఇష్టములేదు. ఏమి చేయాలి? మమ్మును తిరిగి రాయలసీమ పిలిపించు కుంటారని మేమనుకోలేదు. మమ్మును అడగకుండానే వారు నందికొట్కూరు డీనరీ చైర్మెన్‌గా నియమించిరి. కెనాన్ జాక్సన్ దొరగారు నన్ను ఆఫీసుకు రమ్మని ఈ విషయము చెప్పి, "మీరు తిరిగి రాయలసీమ డయాసిస్‌కు వెళ్తారా? మీ ఉద్దేశమేమి?" అని అడిగారు. "దొరగారు! కమిటీవారు ఎట్లా తీర్మానము చేస్తే అట్లే చేస్తాను. మీరు వెళ్ళమంటే వెళ్తాను. ఉండమంటే ఉంటాను" అన్నాను. "మేము నిన్ను వెళ్ళమని చెప్పము. మీరే చెప్పండి" అని వారు, కమిటీ వారే చెప్పండని నేను. ఇట్లు ఆరుమాసములు గడచినవి. మాడరేటర్‌గారు పదేపదే వ్రాస్తున్నారు. ఆలస్యం చేయకుండా మీ అభిప్రాయం చెప్పండని దొరగారు అంటున్నారు. వారంటే మాకెంతో గౌరవము. మన్నన. భక్తులు. దేవుని సేవకులు. అక్కడి వారందరు అయ్యా! వెళ్ళవద్దని అంటున్నారు. కానీ ఆ దినాల్లో మేము ఎక్కువగా ప్రార్థనలో గడిపి ప్రభువు నడిపింపుకొరకు కనిపెట్టి ఉంటిమి. ఒక దినం కొంతసమయం ప్రార్థనలో గడిపి, బైబిల్ తెరచి చూడగా నా కనుదృష్టి ఒకవచనం మీద పడింది.

ఇది దేవుని చిత్తమే! అని నమ్మి నందికొట్కూరుకు వెళ్ళుటకు తీర్మాణము చేసుకుని, జరిగిన సంగతి దొరగారికి చెప్పగా దొరగారు నవ్వు ముఖముతో నా వంక చూచి "మిస్టర్ మార్క్, మీరు మిమ్మల్ని ప్రభువు నడిపిస్తున్నాడని నమ్మినట్లయితే, నేనేమీ చెప్పడానికి లేదు. బహుశా ప్రభువుకు మీ సేవలు అక్కడ అవసరమేమో. కానీ నేను ఒక్క విషయం చెప్పగలను. మీరు వెళ్ళటం ఇక్కడి సంఘస్తులకు నష్టం. కానీ అక్కడి సంఘస్తులకు లాభం. ప్రభువు నిన్ను దీవించును గాక!" అన్నారు. నా జీవిత సందిగ్ధ స్థితులలో కొన్నిసార్లు ప్రభువు తన వాక్యము ద్వారా నడిపించారు. ఇందులో అబద్ధమేమియు లేదు.

మేము నందికొట్కూరు వచ్చిన కొన్ని దినాల తరువాత హాస్టల్ సూపరిటెండెంట్ గారు, గురువులమ్మతో నేనులేని సమయాన "అమ్మా! ఒక్క మాట. ఏమీ అనుకో వద్దండి. ఈ దేవాలయము కట్టుటకు ప్రారంభించిన ఇద్దరు గురువులు, ఒక కాంట్రాక్టర్ చనిపోయినారు. అందువల్లనే పని ఆగిపోయింది. ఎవరూ ఈ పనికి పూనుకోవడం లేదమ్మా" అని చెప్పిరి. గురువులమ్మ ఈ విషయం చెప్పింది. కానీ వారి చావుకు, ఆలయం కట్టుటకు సంబంధం ఏమీ లేదని, దేవుని మీదనే భారం వేసి పని ప్రారంభించాము.

(సశేషం)

# ప్రజాపతి బలియాగం



రెవ. జె. లాజరస్ , జమ్మలమడుగు

## దేవుడే యజ్ఞము

**శ్రు॥ "ప్రజాపతిర్దే వేభ్య ఆత్మానం యజ్ఞం కృత్యా ప్రాయశ్చిత్"**

(సామవేద మందలి తాండియ మహా బ్రాహ్మణము బంగాళ పత్రము 4 :10, అధ్యా 7 ఖండము2)

**అనగా** ప్రజాపతి తనను తాను యజ్ఞముగా అర్పించుకుని ప్రాయశ్చిత్తము నెరవేర్చెను.

"ప్రజాపతి ర్యజ్ఞః" అనగా ప్రజాపతే యజ్ఞము శతపద బ్రాహ్మణము.

**శ్లో॥ "యత్ పురుషేనా హలహలదేవా**
**యజ్ఞ యతీన్ యత్ యజ్ఞ ఋరిసిన ప్రోత్స పురుష జాతయగ్రతః"**

**అనగా** మానవుడు చేసిన పాపములకు దేవుడు బలి కావలెను. బలి ద్వారా మానవుడు జన్మ కర్మ పాపముల నుండి శుద్ధీకరింపబడి పరిశుద్ధుడగును. (ఋగ్వేదము పురుష సూక్తములో)

**యజ్ఞములు ఒక "మహాయజ్ఞము" నకు ఛాయలని వేదములు తెల్పుచున్నవి.**

**శ్లో॥ "ప్లవాహ్యేతే అదృఢా యజ్ఞరూపంః"** – యజ్ఞరూపకములైన తెప్పకొయ్యలు గట్టివి కావు.
(ముండకోపనిశత్తు 2వ ఖండము 7వ మంత్రము)

**శ్లో॥ "ప్లవహ్యేతేసురా యజ్ఞ అదృఢాశ్చన నంశయంః"** – దేవతలారా యజ్ఞములు తెప్ప కొయ్యల వంటివి.అవి గట్టివి కావనుటకు సంశయము లేదు.
(స్కాంద పురణాము,యజ్ఞ వైభవ ఖండము,7వ అధ్యాయము)

**శ్రు॥ యజ్ఞోవా అవతి తస్యఛాయా క్రియతే॥** – యజ్ఞమే రక్షించుచున్నది దాని యొక్క ఛాయయే జరుపబడుచున్నది.
(తాండియ మహాబ్రాహ్మణము)

**శ్రు॥ ఆత్మదాబలిదాః యస్యఛాయామృతం యస్యమృత్యుః** – మృత్యువును అమృతమగునో అతని ఛాయా మృత్యవులు ఆత్మకు బలమును ఇచ్చునవిగా ఉన్నవి.
(ఋగ్వేదము 10 మంః 121 సూః 2 ఋక్కు)

**గమనిక :–** జరుపబడు యజ్ఞములే ముక్తిదాయకములు కావని, నిజముగ ముఖ్య దాయకమగునొక మహాయజ్ఞమునకివి సూచనలై దాని ఛాయలుగా నున్నవని తేటపడుచున్నది. "మనస్సాక్షి విషయంలో ఆరాధకునికి సంపూరణ సిద్ధి కలుగజేయలేని అర్పణలను బలులును అర్పింపబడుచున్నవి" ఇవి దిద్దుబాటు జరుగు కాలము వరకు విధింపబడి, అన్నపానములతోను నానావిధములైన ప్రక్షాళనములతోను సంబంధించిన శరీరాచారములు మాత్రమే! **హెబ్రీ 9 :9,10;** ఏలయనగా! ఎడ్ల యొక్కయు, మేకల యొక్కయు రక్తము పాపములను తీసివేయుట అసాధ్యము. **హెబ్రీ 10 : 4;**

**1. పరిశుద్ధ గ్రంథము (బైబిలు)లోని ప్రవచనములు :–** క్రీస్తు పూర్వం 720లో వ్రాయబడినది ఏమనగా, "మన మందరము గొఱ్ఱెలవలె త్రోవతప్పిపోతిమి. మనలో ప్రతివాడును తనకిష్టమైన త్రోవకు తొలిగెను. యెహోవా (దేవుడు) మన అందరి దోషమును బట్టి అతడు గాయ పరచబడెను. మన సమాధానార్థమైన శిక్ష అతని మీద పడెను. మన అందరి దోషములను బట్టి నలుగగొట్టబడెను. అతడు దౌర్జన్యము నొందెను. బాధింపబడినను అతడు నోరు తెరువలేదు. వధకు తేబడు గొఱ్ఱెపిల్లయు, బొచ్చుకత్తిరించు వాని యెదుట గొఱ్ఱెయు మౌనముగా నుండునట్లు అతడు నోరు తెరువలేదు.

నిశ్చయముగా అతడు అన్యాయమేమియు చేయలేదు. అన్యాయపు తీర్పునొందినవాడై అతడు కొనిపోబడెను. అతడు పొందిన దెబ్బలచేత మనకు స్వస్థత కలుగుచున్నది. అతడు తన్నుతాను అపరాధ పరిహారార్ధ బలిచేయగ అతని సంతానము చూచును. ఏలయనగా మరణము పొందునట్లు అతడు తన ప్రాణమును ధారపోసెను. అతడు తనకు కలిగిన వేదనను చూచి తృప్తి పొందును. నీతిమంతుడైన నా సేవకుడు జనుల దోషమును భరించి అనేకులను నిర్దోషులుగా చేయును. బైబిలు **యెషయా 53 :5-12** రక్తము దేహమునకు ప్రాణము. రక్తము దానిలోనున్న ప్రాణమును బట్టి ప్రాయశ్చిత్తము చేయును. **(బైబిలు ధర్మ శాస్త్రము - లేవి 17:11)** క్రీ.పూ. 1490 సంవత్సరములో

**గమనిక** :- సంస్కృతములో మన వేదములోను, పరిశుద్ధ బైబిలులోను ప్రవచింపబడిన ఈ విషయములను చూడగా ఈ క్రింది సత్యములు తేటగా తెలియుచున్నవి.

1. పాప పరిహారార్ధము యజ్ఞము అగత్యము.
2. రక్తము చిందింపకుండ పాప క్షమాపన కలుగదు.
3. ప్రజాపతే యజ్ఞము.
4. ప్రజాపతి (దేవుడు) తనను తాను యజ్ఞముగా అర్పించుకొని ప్రాయశ్చితము నెరవేర్చెను.

నిశ్చయముగా అతడు మన రోగములను, మన వ్యసనములను వహించెను. అయినను మెత్తబడిన వానిగాను, దేవుని వల్ల బాధింపబడిన వానిగాను, శ్రమ నొందిన వానిగాను మనమతనిని ఎంచితిమి. మన అతి క్రమములను బట్టి అతను గాయపరచబడెను. మన సమాధానార్ధమైన శిక్ష అతని మీద పడెను. అతడు పొందిన దెబ్బలచేత మనకు స్వస్థత కలుగుచున్నది. మరణము నొందునట్లు అతడు తన ప్రాణమును ధారపోసెను. **యెషయా 53 :4,5,12.**

**మనుష్య కుమారుడు** :-

**మం॥** అపుత్ర, స్యగతిర్నాస్థి స్వర్గోనైతివచనైవచః (బృహ దారుణ్య కోపనిషత్) కుమారుడు లేని చోగతి లేదు, స్వర్గము కూడా లేదు.

బైబిలులో **"కుమారుని ముద్దుపెట్టు కొనుడి. లేని యెడల ఆయన కోపించును. అప్పుడు మీరు త్రోవ తప్పి నశించెదరు. ఆయనను ఆశ్రయించు వారందరూ ధన్యులు.** కీర్తన **2 :12** క్రీ.పూ. **1000**

**గమనిక :-** 'కు' అనగా పాపము, 'మార' అనగా హరించువాడు. వేదములోను, బైబిలులోను "కుమారుడు" మాత్రమే మోక్షము చేర్చునని దృఢముగా తెలుపుచున్నవి. మరియు ఇదిగో ఈయనే నా ప్రియ కుమారుడు. ఈయన యందు నేనానందించుచున్నానని యొక శబ్ధం ఆకాశము నుండి వచ్చెను. మత్తయి 3 :17

ఇదిగో ప్రకాశమానమైన యొక మేఘము వారిని కమ్ముకొనెను. ఇదిగో ఈయన నా ప్రియ కుమారుడు ఈయన యందు నేనానందించుచున్నాను. ఈయన మాట వినుడని యొక శబ్ధం ఆ మేఘములో నుండి పుట్టెను. మత్తయి 17 :5

మోక్షము చేర్చు "మనుష్యకుమారుడు" దేవుని కుమారుడే! ఆయన ఒక్కడే పాపములేనివాడు. కావున దేవుని కుమారుడు పాపరహితుడు. తన్ను తాను బలియాగమైనచో పాపములు పరిహరింపబడునని తెలియుచున్నది. అట్టి యజ్ఞము "మోక్ష మార్గము". రక్తము దానిలో నున్న ప్రాణమును బట్టి ప్రాయశ్చిత్తము చేయును. లేవి 17:11 దేవుడు నీతిమంతుడు, కృపగలవాడు. మానవుడు పాపము చేసి మరణ శిక్షకు లోనైయున్నాడు. నరుడు జన్మ పాపము, కర్మ పాపము కలవాడని ఎరుగుదుము. దేవుడు తన కృపను బట్టి పాప ప్రాయశ్చిత్తము చేయవలెను. అట్లు చేయకుండ క్షమించిన యెడల అది నీతి విరుద్ధము, న్యాయము తప్పుట, పరిశుద్ధుడును నీతిమంతుడునైన దేవునికి అది తగదు. ఆయన యొక్క నీతి, న్యాయములను బట్టి మరణ శిక్ష అవశ్యకము. అయితే ఆయన కృప, దయా పూర్వకమైన క్షమాబిక్ష కోరుచున్నది. నీతి న్యాయములొక ప్రక్కను, కృప కనికరములు మరియొక ప్రక్కను రెండు రైలు పట్టాలవలె సమాంతరముగా పోరాడుచుండగా అవి కలియుట ఎట్లు! చేయదగు కర్తవ్యమేమి?

**(సశేషం)**

ప్రార్థించండి!! పాల్గొనండి!!

# హన్నాకృప

ఆధ్యాత్మిక మాసపత్రిక

# 11 వ వార్షికోత్సవ పాఠకుల సదస్సు

తేది : 17 ఆగస్టు 2010 మంగళవారం

సమయం : ఉదయం 10 గం ॥ ల నుండి

స్థలము : ప్రభువు సంఘము, కృపాదానం వీధి
క్లౌ పేట , 6 వ లైను, ఒంగోలు.

ఇట్లు
సామ్యేల్ రాజేంద్ర కొడవటికంటి
చీఫ్ ఎడిటర్

సాక్ష్యము

# చిన్న ప్రార్థన విన్న నా దేవుడు

సువార్త కేరి, కావలి

నేను టీచరుగా రెండు సంవత్సరాలు పూర్తి చేశాక నాకు (హెడ్‌మిస్ట్రస్) ప్రధానోపాధ్యాయురాలుగా ప్రమోషన్ వచ్చింది. మాకు మాధవరావుగారు అనే అతన్ని అసిస్టెంట్‌గా వేశారు. చాలా మంచివాడు. మా ఊర్లో హరిజన పాలెంలో, మాల పల్లెలో టి.వి.లు బాడుగలకు తెచ్చుకుని పోటీలమీద సినిమాలు వేసుకున్నారు. రాత్రి పదిగంటల నుండి ప్రొద్దున ఐదు గంటల వరకు మూడు సినిమాలు వేశారంట. పిల్లలంతా సినిమాలు చూసి నిద్రపోతూ స్కూల్‌కి రాలేదు. మా స్కూలులో విద్యార్థుల సంఖ్య నూట పది. ఆ దినం ఇరవై మంది మాత్రమే వచ్చారు. ఆ దినమే యం.డి.ఓ. గారు జీపులో మెయిన్ స్కూలుకి వచ్చారు. ఆ స్కూల్ హెడ్‌మాస్టర్ వెంకటేశ్వర్లుగారు నాకు “యం.డి.ఓ. గారు వచ్చారు. మీ స్కూల్‌కి కూడా రావచ్చు” అని కబురు పంపారు. నేను ఏమీ భయపడకుండా ఒక్క నిమిషం కండ్లు మూసుకుని “ దేవా! మా పరిస్థితి మీకు తెలుసు. యం.డి.ఓ. గారు మా స్కూలుకు రాకుండా పంపించే బాధ్యత మీది నాయనా! యేసు నామంలో వేడుకొనుచున్నాను. ఆమెన్! ” అని విశ్వాసంతో ప్రార్థించాను. మా స్కూల్ కిటికీ నుంచి చూస్తే రోడ్డు బాగా కనిపిస్తుంది. అంతే! జీప్ నేరుగా క్రొత్తపల్లి వెళ్ళి పోయింది. అన్యుడైన నా అసిస్టెంట్ మన దేవుడు చేసిన ఆ మేలుకు చాలా ఆశ్చర్యపోయాడు. మా దేవుడు గొప్పవాడు సార్! అని చెప్పి స్తుతించాను.

(సమాప్తం)



## ఎస్.యం.ఎస్. (వాయిస్/టెక్ట్స్) పరిచర్య



ఎవరైనా ప్రతిరోజు దేవుని వాక్యము (టెక్ట్) ఉచితంగా పొందగోరినచో లేదా మీ ప్రియులకు పంప గోరినచో

**9177265584**

నెంబరును సంప్రదించగలరు.

ప్రతిరోజు ‘హన్నాకృప’ పాఠకులకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు దేవుని వాక్యము SMS చేయుటకు సహకారము అందించుచున్న వారందరికి వందనములు. ఈ పరిచర్య ద్వారా ఎంతోమంది ఆత్మీయ మేలులు పొందుచున్నందుకు దేవునికి స్తోత్రములు చెల్లించుచున్నాము.

కుర్చీ చెప్పిన చర్చీ కథలు. 5

# గొప్ప బాధకుడు

ఆ రోజు తెల్లవారుజామునే ఊరికి వెళ్ళాలంటూ బయలుదేరారు – మా అమ్మ, నాన్న. "ఆదివారమే కదా! ఉండండి. ఆరాధన చూసుకుని సోమవారం ప్రొద్దుటే వెళ్ళొచ్చు" అంది మా శ్రీమతి.

అప్పటికి వాళ్ళొచ్చి నాలుగు రోజులైంది. రావడానికి ఎంత తొందరో వెళ్ళిపోవడానికి అంతే తొందర మా నాన్నగారికి. అది నాకు బాగాతెలుసు. కనుక నేనేమీ మాట్లాడలేదు.

"లేదమ్మా! మీ మామయ్యకు ఊర్లో పనులున్నాయి. ఇప్పుడు బయలుదేరితే చర్చి టైముకు మేము ఊరు చేరుకోవచ్చు. ఎంతరా! రెండు గంటల ప్రయాణమే కదా!" అంది అమ్మ. పిల్లలూ లేచి నిల్చున్నారు. వాళ్ళ నానమ్మ వాళ్ళకు సెండాఫ్ ఇవ్వడానికి.

అంతా తెమిలి సిద్ధమయ్యే సరికి ఉదయం అయిదు గంటలైంది. తీరా ప్రయాణమై హాల్లో కొచ్చిన మా మా నాన్న మళ్ళీ బాత్‌రూంలోకి వెళ్ళారు.

"ఈయనింతే!" అంది అమ్మ గోడ గడియారం కేసి చూస్తూ. ఆ కాస్తా వ్యవధిని, కాఫీ చేయడానికి ఉపయోగించుకుంది మా ఆవిడ, పిల్లలు వాళ్ళ నానమ్మతో ఏదో మాట్లాడేస్తున్నారు. కమ్మని ఘుమఘుమల కాఫీ సేవనంలో మేము ఉండగా, మా నాన్నగారు హాల్లోకి చేరుకున్నారు హడావిడిగా.

"నాయనా! మరి టైం అయినట్టుంది" అని నా వైపు చూశారు. మా శ్రీమతి ఇచ్చిన కాఫీ గ్లాసు పుచ్చుకుంటూ ఉండగా! నాన్న వైపు చూసి అంది అమ్మ నవ్వుతూ "మీ మామయ్యకు ఇప్పుడు కాఫీ ఎందుకిస్తావు తల్లి! మళ్ళీ ఆయన బాత్‌రూంకు వెళతారు" అని.

మా నాన్న "ఊ" అని మూల్గి "కోడలా! కాఫీ కమ్మగా! ఉంది" అని వెంటనే "నాయనా! నా కళ్ళద్దాలు బాత్‌రూమ్‌లో మరిచిపోయాన్రా!" అనడంతో మా బాబు పరుగెత్తి క్షణంలో కళ్ళజోడు తెచ్చాడు.

ఇక ప్రార్థన కోసం అందరం లేచి నిలబడ్డాము. మా నాన్న ప్రార్థించడం మొదలుపెట్టారు. క్షణాలు, నిమిషాల్లోకి దొర్లిపోయాయి. ప్రతి ఒక్కరిని పేరుపేరునా గుర్తు చేసుకుంటూ ఆయన ప్రార్థన కొనసాగిస్తున్నారు. ఈ లోపు పాప బాత్రూమ్‌కు వెళ్ళొచ్చింది. రక్షకుని జననం, సిలువకార్యం, మన విడుదల, ఆయన రాకడ అన్నిటినీ ప్రస్తావిస్తూ ఎట్టకేలకు ప్రార్థన ముగిసింది. వారితో బస్‌స్టాండ్ చేరా! ఇంతలో ఏమి జరగలేదు కాని.... "బస్సు వెళ్ళి పోయింది" ఆ వెంటనే ఏదో ఓ ప్రైవేటు జీపు వెళ్తుంటే వాళ్ళను అందులో ఎక్కించి ఇల్లు చేరాను.

"బస్సు దొరికిందా అండి!" అంది రాగానే శ్రీమతి.

జరిగింది చెప్పి సంచీ తీసుకుని మార్కెట్‌కు దారి తీశాను. అలా మా ఆదివారపు హడావిడి మొదలయ్యింది. ఇక స్నానాలు వ్యక్తిగత ప్రార్థనలు, టిఫిన్లూ గట్రా ముగించుకుని అందరం బైబిళ్ళు తీసుకుని చర్చీకి బయలుదేరాం. సకాలంలో చర్చీ ప్రాంగణం చేరుకున్నాం. చర్చీలో కూర్చీ నన్నాహ్వానిస్తూ ఖాళీగా ఉంది. వెళ్ళి కూచున్నాను. ఒక్క క్షణం మౌన ప్రార్థన గడిచాక కళ్ళు తెరవడం చూచిందేమో కుర్చీ "గుడ్మార్నింగ్ ఫ్రెండ్!" అంది. "వెరీ గుడ్మార్నింగ్ కుర్చీ" అన్నాను.

"ఏమిటి కొంచెం డల్‌గా ఉన్నావు?" అని కుర్చీ అడిగింది.

"ఏం లేదు కుర్చీ! నాల్గురోజుల క్రితం మా పేరెంట్స్ వచ్చారు. రాత్రి ప్రొద్దుపోయిందాకా, వాళ్ళతో మాట్లాడుతూ కూచున్నాను. తెల్లవారుజామునే వాళ్ళు ఊరు వెళ్ళవలసి రావడంతో పెందలకడే నిద్ర లేచాను. అందుకే కొంచెం నీరసం..... అంటూ మా నాన్నగారి ప్రార్థన గురించి బస్సు వెళ్ళిపోవడం గురించి చెప్పాను.

అంతా విని కుర్చీ "మహాప్రభో! మీ నాన్నగారి దీర్ఘప్రార్థన వల్ల వెళ్ళిపోయింది వాళ్ళ బస్సే! అంతమటుకు నయమనుకో! అందుకే ఈరోజు నీకు "గొప్ప బాధకుల

గురించి చెబుతా విను" అంది.

"గొప్ప బాధకులా! గొప్ప బోధకుల గురించి విన్నా. వీళ్ళెవరు బాధకులు?" అన్నాను సంశయాత్మకంగా!

"సందేహం లేదు మిత్రమా! గొప్ప బాధకులే! సావధానంగా విను" అంటూ మొదలుపెట్టింది కుర్చీ.

అదొక ఇంటర్ డినామినేషనల్ చర్చి, అంటే ఏ డినామినేషన్‌కూ అనుబంధ సంఘం కాదన్నమాట. స్వయం ప్రతిపత్తి గల ఆ సంఘానికి ఒక పాస్టరుగారు ఉన్నారు. వారి గురించి చెబుతా విను. ఒక్క మాటలో చెప్పాల్సిన దాన్ని వేయి వాక్యాల్లో పలికించడంలో వారికి వారే సాటి.

చర్చిలోనికి రాగానే వారు అంతటా కలియ చూస్తారు. కొందర్ని స్పెషల్‌సాంగ్స్ పాడమని ఆహ్వానిస్తారు. పాడుట ద్వారా గుర్తింపు పొందాలనే వాళ్ళందర్నీ తృప్తి పరిచానని భావించుకున్నాక, ఇక సాక్ష్యాలు మొదలౌతాయి. అవి అలా సాగిపోతూనే ఉంటాయి. మధ్య మధ్యలో కీర్తనల చరణాలు, ఎప్పుడు ముగుస్తుందో తెలియని ఆరాధన క్రమం. సాక్ష్యాలు గడిచాక ఓ ముగ్గురు బైబిల్ పఠనము చేశాక మళ్ళీ కొందరిని ప్రార్థించమని చిరునవ్వుతో ఆహ్వానిస్తారు. ఇక వచ్చిన వాళ్ళలో ఎవరైనా బోధించగలరని అనిపిస్తే ఊరుకోరు. "అయ్యగారు మాట్లాడాక సమయం కొలది నేను ప్రసంగిస్తా" నంటారే గాని వారు మాట్లాడానికి ఎల్డర్ గారి ప్రసంగపు తుఫానుకు సిద్ధపడవలసిందే! తన బోధలో క్షణం తగ్గదు గాక తగ్గదు.

ఆలయంలో కుర్రకారు సణుగుతూ ఉండగా, ముసలివాళ్ళు జోగుతూ ఉండగా, పిల్లలు చెమటకు ఉక్కు ఉక్కిరిబిక్కిరి అవుతూ రాగాలు తీస్తూ ఉంటారు. తల్లులు వాళ్ళను లోపలికి బయటికి మోస్తూ ఉంటారు.

అప్పుడు మొదలౌతుంది పాస్టర్‌గారి ప్రసంగం. అది ఒక్క మూలవాక్యం మీద కొనసాగదు. ఎక్కడో ప్రారంభమై తప్పిపోయిన కుమారుడిలా ఎక్కడెక్కడో తిరుగుతూ ఉంటుంది. వారికేమో మైకు వదలాలనిపించదు. ఇదిగో ముగిస్తా, అదిగో ముగిస్తా అంటూ మధ్య మధ్యలో తయిలం లాంటి మాటలు. కాని వాటిని ఎప్పటికి విశ్వసించలేం! అలా సాగుతున్న ప్రసంగం శ్రోతల సహనపు సరిహద్దులపై దురాక్రమణ చేస్తూ ఉంటుంది.

ఇంతలో వారికే కొద్దిపాటి అనుమానం కలిగి "దేవుని సన్నిధిలో వాచీలు చూసుకోవద్దని, దివారాత్రమూ దేవుని వాక్యాన్ని ధ్యానించువారు ధన్యులు"ని కీర్తన కారుడు పేర్కొన్నాడని మహోగ్రంగా కుర్రకారు కేసి చిరాగ్గా చూసి రెచ్చిపోతూ ఉంటారు.

క్రొత్తగా తమ మిత్రులతో, బంధువులతో చర్చికి వచ్చినవాళ్ళు బిక్కచచ్చిపోయి ఆ పాటికే ఒక గొప్ప తీర్మానానికి వచ్చినట్టు కన్పిస్తూ ఉంటారు. "మెన్ మే కమ్ అండ్ మెన్ మే గో బట్ ఐ విల్ స్పీక్ ఆన్ ఫరెవర్" అన్నట్టు ప్రసంగం సాగిపోతూనే ఉంటుంది. నా సమయం అయిపోయింది అని వారు అంటూ ఉండగా సంఘస్తుల పని అయిపోయి ఉంటుంది. అలాగ రెండు గంటలు గడిచాక వారి క్లుప్త ప్రసంగం ముగుస్తుంది.

కానుకలు పట్టేటప్పుడే పాపం, అందరూ లేచి కాస్త కాళ్ళు చేతులు ఆడించుకుని రక్త ప్రసరణను పునరుద్ధరించు కుంటారు. ఆ తర్వాత ఎవరో ఒకర్ని వాక్యఫలింపు కోసం ప్రార్థన చేయమని ఆ తర్వాత తాను ఆశీర్వాదంతో ముగిస్తానని అంటారు పాస్టర్‌గారు.

ఆ ఫలింపు ప్రార్థన ముగిసాక పాస్టర్‌గారు అన్నట్లుగా ఆశీర్వాదం చెప్పరు. మళ్ళీ సుదీర్ఘ ప్రార్థనే సంధిస్తారు.

ఆ తర్వాత అరగంట సేపు క్లుప్తంగా ప్రకటనలేవో చెప్పి సంఘస్తుల రక్తంలో "గ్లూకోజ్ లెవెల్" బాగా పడిపోయాక ఆశీర్వాదాలు పలుకుతారు.

అలా ఆరాధన ముగిసీ ముగియగానే ఏం ప్రమాదం ముంచుకొస్తుందోనని బెంబేలు పడ్డవాళ్ళు జారుకోగా, లేనిపోని ఆబ్లిగేషన్‌తో పిచ్చినవ్వులతో కొందరు మిగిలి ఉంటారు. వారు పాస్టర్‌గార్ని పలకరించి గాని వెళ్ళలేరు పాపం.

మిత్రమా! ఎవరైనా, ఏమైనా వ్యాఖ్యానిస్తే వారికి భక్తి లేదంటారు. యేసు పాదాల దగ్గర మరియ వింటూ

**తరువాయి భాగం 19 వ పేజీలో**

# ఫాదర్ హయ్యర్ (1793 - 1873)

**(ఆంధ్రలో సేవ 1842 - 1871)**

హయ్యరు ఇండియాలో మొదటి మిషనరీ యాత్ర చేసేనాటికి (1841) అమెరికాలోని వివిధ ప్యారిష్‌లలో ఫాదరు గాను, సండే స్కూళ్ళ అధిపతిగాను, మిషనరీగాను సుమారు ఇరవై నాలుగు సంవత్సరాలు పనిచేసి గొప్ప అనుభవము సంపాదించాడు. పెన్సిల్వేనియా కళాశాల, గెటిస్‌బర్గ్ వేదాంత కళాశాల అధికారుల నుండి పరిచయ లేఖలను తీసుకున్నాడు. బిడ్డలను ఓదార్చాడు. ధైర్యపరచాడు. "మీ హృదయములను కలవరపడనియ్యకుడి" (యోహాను 14:1) ప్రభువు మీదనే ఆధారపడి విశ్వాసముతో ముందుకు సాగిపొమ్మని వారిని హెచ్చరించాడు. తల్లిలేని పిల్లలను వదలి ఇండియాకు బయలుదేరిన హయ్యరుగారి త్యాగము నెన్నతరమా! బోస్టను నగరము నుండి శ్రీలంకకు బ్రెండ్ అనే నౌక 1841 అక్టోబరు పదిహేనవ తేదీన బయలు దేరుచున్నది. తన బిడ్డలు, బంధువులు, సంఘము దగ్గర వీడ్కోలు తీసుకుని ఆ నౌకలో హయ్యరు ఇండియాకు ప్రయాణమైనాడు. అదే ఓడలో ముగ్గురు మిషనరీలు కూడా బయలుదేరారు. వారిలో ఒకరు రెవ. బెంజమిన్ మెయిగ్, ఆయన శ్రీలంకలో అప్పటికి 30 సంవత్సరాల నుండి సేవచేయుచున్నాడు. ఆయనతో హయ్యరు గారికి పరిచయ మేర్పడింది. ఇండియాను గురించి అప్పటికే ఎన్నో గ్రంథాలు చదివాడు హయ్యరు. ఇండియా దేశము దెయ్యములకు నిలయమైన కంచుకోటయని భావించాడు. వాక్యముతో ఆ కంచుకోటను బ్రద్ధలు చేయగల సైనికునిగా తలంచాడు. మరికొన్ని విషయములను కూడ మెయిగ్ గారి వద్ద తెలుసుకున్నాడు. క్రీ॥శ. 1842 మార్చి పదమూడున శ్రీలంకలో సేవచేయుచున్న రెవ. పామ్ దంపతుల వద్ద విడిది దిగాడు. వారు చక్కని ఆతిధ్య మిచ్చినందులకు కృతజ్ఞత తెలియజేశాడు హయ్యరు.

శ్రీలంక నుండి మార్చి 13, 1842లో బయలు దేరిన హయ్యరు మార్చి 23, 1842న ట్యూటికురిన్‌లో దిగాడు. అక్కడ నుండి బయలుదేరిన హయ్యరు పాలంకోట, మధుర, తిరుచినాపల్లి వెళ్ళాడు. తదుపరి ట్రాంక్విబార్ వెళ్ళాడు. పితామహుడైన జిగెన్ బాగ్ గారి సమాధిని, నూతన యెరూషలేమును, నూతన దేవాలయమును భక్తి వినయములతో సందర్శించాడు. ఆయన ద్వారా 350 మంది హిందువులు యేసుప్రభువును తమ స్వంత రక్షకునిగా అంగీకరించారని తెలుసుకుని సంతోషించాడు. ఏప్రియల్ 14, 1842న మద్రాసు పట్టణం చేరి, అక్కడ మైరాన్ విన్‌స్లో అను మిషనరీ వద్ద బస చేశాడు. 1842 నాటికి మద్రాసులో సుమారు ఒక లక్ష తెలుగువారు ఉన్నట్లు తెలుసుకున్నాడు. మద్రాసులోని మిషనరీలు ఇతనికి ఒక బ్రాహ్మణ దుబాషీని యేర్పాటు చేసి తెలుగు భాష నేర్పించారు. పట్టుదల గల వ్యక్తి కనుక ఒక్క నెలలోనే తెలుగు నేర్చుకొనగలిగాడు హయ్యరు.

మద్రాసు నుండి బకింగ్‌హోమ్ కాలువ ద్వారా ప్రయాణం చేసి 1842 మే నెలలో నెల్లూరు చేరాడు. నెల్లూరులో రెవ. వాన్ హ్యూసెన్ అను బాప్టిస్టు మిషనరీ గారికి అతిధిగానున్నాడు. ఆయనతో పాటు కొన్ని గ్రామాలు దర్శించాడు. ఒక హైందవ పండుగను చూచి ఆశ్చర్య పోయాడు. సాతానుకు కంచుకోటయైన ఈ ప్రాంతాలలో రక్షకుడైన యేసు రాజ్యాన్ని స్థాపించవలెనని కంకణం కట్టుకున్నాడు. వారి ఆరాధనలలోను, మిషనరీ సేవలోను పాలు పంచుకున్నాడు. నెల్లూరు నుండి ఒంగోలు, తర్వాత బాపట్ల చేరాడు. ఎద్దుల బండిని అద్దెకు తీసుకొని, తర్వాత కాలి నడకను కొంత దూరం ప్రాయణించాడు. బాపట్లలో రెండు తాటి చెట్ల మధ్య పల్లకిని కట్టి, రాత్రులందు ఆ పల్లకిలో నిద్రించేవాడు. ఆయన సేవలో ఇది యొక ప్రత్యేకత. పగలు చుట్టు ప్రక్కల నున్న గ్రామాలలో సువార్తను ప్రకటిస్తుంటే "తెల్లకోతి" అని పరిహసించేవారు. అమెరికా నుండి ఆంధ్ర దేశమునకు ఒక మిషనరీ వచ్చి క్రీస్తు సువార్త ప్రకటించుచున్నాడనే విషయం ఆ నాటి ఈస్టు ఇండియా కంపెనీ వారికి చెందిన గుంటూరు జిల్లా కలెక్టరు హెన్రీ

స్టోక్స్ గారికి తెలిసింది.

సత్ క్రైస్తవుడు, మిషనరీల ఆవశ్యకతను గుర్తెరిగిన స్టోక్స్ గారు చాలా కాలం క్రిందటనే గుంటూరు ప్రాంతంలో ఒక మిషనరీ ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని మిషనరీ సొసైటీకి వ్రాశాడు. అతని చిరకాల వాంఛ నేడు నెరవేరుచున్నది. బాపట్లలో నున్న హెయ్యరు గారి వద్దకు ఒక గుర్రపు బండిని పంపించి, ఆయనను సాదరముగా ఆహ్వానించాడు. స్టోక్స్ కలెక్టరుగారి ఆహ్వానమును అంగీకరించి, హెయ్యరుగారు జూలై 31, 1842 (ఆదివారము)న గుంటూరు పట్టణము నకు విచ్చేసాడు. కనుక జూలై 31 ఆంధ్ర సువార్తిక లూథరన్ సంఘము యొక్క పుట్టిన రోజు. సంఘ చరిత్రలో సువర్ణాక్షర ములతో లఖింపదగిన రోజు. దీనినే మనము "సువార్త ప్రచారక దినము" గా ఆచరించుచున్నాము. "దేవుని ఆశ్చర్య కార్యములను చూడ రండి" (కీర్తన. 66:5) విలియంకేరి వచ్చిన 49 సంవత్సరాలకు ఈ పరిశుద్ధాత్మ కార్యము జరిగింది.

ఆశ్చర్యము కాదా? విదేశీయుడైన జిగెన్‌బాగ్ భారతదేశంలో సువార్త ప్రకటింపవలెనని వచ్చినప్పుడు భారతీయులతనికి కారాగార శిక్ష విధించారు. ఇంగ్లాండ్ దేశీయుడైన విలియంకేరి సంగతి ఏమిటి? ప్రజలు కాని, ఆనాటి ఆంగ్ల ప్రభుత్వం కాని ఆయనను ఆదరించపోవుటచే ఆకలి బాధతో అలమటించాడు. ఈ విధంగా ఎంతో మంది సువార్తికులు పలు శ్రమలకు లోనై, కడుదుర్భరమైన జీవితం గడిపారు. హెయ్యరునకైతే జిల్లా ప్రభుత్వాధికారి కలెక్టర్ స్టోక్స్‌గారు స్వయముగా ఆహ్వానించి, సువార్త ప్రచారానికి ద్వారము తెరిచారు. కలెక్టరు బంగళాలో ఆయనకు మకాము ఏర్పాటైంది. హెయ్యరుకు సకల మర్యాదలు జరిగినవి. ఎందుచేతననగా ఆయన మిషనుకు, మిషనరీలకు గొప్ప స్నేహితుడు, ఆదర్శ ప్రాయుడు, గౌరవనీయుడైన క్రైస్తవుడని హెయ్యరు గారే కితాబు నిచ్చారు. 1842 నాటికి హెయ్యరు ఇరువది వసంతాల వాక్య పరిచర్యానుభవము కలిగి ఉన్నాడు. దృఢ విశ్వాసము, గొప్ప ఆసక్తి, అకుంఠిత కార్యదీక్ష కలిగినవాడు హెయ్యరు. అంతేకాదు, ఒక నూతన దేశంలోని భాష, ఆచార వ్యవహారములలో, మతములను, సాంప్రదాయములను తనకు అనుకూలంగా మలచుకొన గలిగిన మషనరీ హెయ్యరు. ఆ దినములలో బడుగు వర్గముల వారి జీవితములు చాలు దైన్యముగానున్నవి. సమాజములో వారిని అంటరానివారని, బానిసలని చులకనగా చూచేవారు. ఒక్కమాటలో చెప్పాలంటే ఆంధ్రుల జీవితములలో అందునా బడుగు వర్గముల వారి జీవితములలో గొప్ప విప్లవాత్మక దృక్పదాన్ని సృష్టించడము హెయ్యరుకు మాత్రమే సాధ్యమగు ననే భావన ప్రజలకు కలిగింది. వజ్ర సంకల్పముండవలెను గాని కార్యసాధనమునకు కొదువలేదు.

## గుంటూరులో సేవ (1842)

కలెక్టరు స్టోక్స్ గారి ఆహ్వానమును గౌరవించిన హెయ్యరు జూలై 31,1842 (ఆదివారం)న గుంటూరుకు వచ్చాడు. రావటం రావటమే కలెక్టరు గారి బంగ్లాలో మకాము పెట్టాడు. స్టోక్స్‌గారు ఇంగ్లాండ్ దేశములోని ఒక పాదిరిగారి కుమారుడు. క్రైస్తవ విశ్వాసములోను, భక్తిలోను పెరిగినవాడు కనుక తాను నిర్వహించుచున్న కలెక్టరు పదవిని కూడా లెక్కచెయ్యక హెయ్యరును ఆహ్వానించి, సువార్త సేవలో ఆయనకు పూర్తి సహకారాన్ని అందించి ప్రోత్సహించినాడు. ఇది మన సృష్టికర్తయైన దేవుని అనాది సంకల్పము. ఆగష్టు 7, 1842 (ఆదివారము)న కలెక్టరుగారి భవన ఆవరణములో హెయ్యరు ప్రప్రథమ ఆరాధన కార్య క్రమాన్ని నిర్వహించినాడు. ఇది లూథరన్ సంఘ స్థాపనకు శ్రీకారం చుట్టిన రోజు. ఈ సంఘ స్థాపన రోజున రెవ.శ్రీ వ్యాన్ హుస్సేన్ అను ఒక బాప్టిస్టు మిషనరీ, రెవ.శ్రీ పోర్టర్ అను ఒక లండన్ మిషన్‌కు చెందిన మిషనరీ గుంటూరులో జరిగిన ఈ ఆరాధనలో పాల్గొనుట కాకతాళీయంగా జరిగినది. ఆనాటి ఆరాధనలో ఆంగ్లేయ అధికారులు, వారి నౌకర్లు, తమిళ క్రైస్తవులు పాల్గొనిరి. ఆంగ్లికన్ చర్చి మెంబర్ల సంఘములో బాప్టిస్టు మిషనరీ, లండన్ మిషన్ మిషనరీల సహకారంతో హెయ్యరు లూథరన్ సంఘమును స్థాపించాడు. ఆనాడే (1842) డినామినేషనులన్నియు ఏకమై సువార్త సేవకు సహకరించినవి. దావీదు ఆయనకు తర్జుమాదారుడు.

**(సశేషం)**

**మీ జీవితానికో అద్భుతం అవసరమా?**

అలాగైతే గుంటూరు, కన్నావారు 4వ లైన్లోని ఎల్షద్దాయ్‌చర్చిలో

**ప్రతినెల రెండవ శనివారం రాత్రి 10గంటల నుండి ఉదయం 5 గంటల వరకు**

ప్రజలందరికీ **జరిగే సంపూర్ణరాత్రి ప్రార్థనారాధన** లో ఆహ్వానం

బంధుమిత్ర సమేతంగా పాల్గొని దైవాశీస్సులు పొందండి.

అంతర్జాతీయ సువార్తికులు, అద్భుతఘడియ T.V.కార్యక్రమ సందేశకులు (9 నిమిషాలు గుండె ఆగి మృతిచెంది యేసుప్రభుని కృపవలన సజీవులైన) **బిషప్ డా॥శాంతవర్ధన్ గారు** దైవ సందేశమిచ్చి ప్రతిఒక్కరికి ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు.

గమనిక: గుంటూరు, ఎల్షద్దాయ్‌చర్చిలో ప్రతి ఆదివారం ఆరాధన ఉదయం 11-00 గంటల నుండి మధ్యాహ్నం 2-00 గం॥ల వరకు

ప్రతి మూడవ శనివారం సా॥ 6 గం॥ల నుండి రాత్రి 10గం॥ల వరకు విజయవాడ, ప్రభోధబుక్‌సెంటర్,C.S.i ఆడిటోరియంలో వీరిచే మహిమాన్వితసభ జరిగించబడును.

ప్రతి సోమవారం ఉదయం **గం. 6-30 ని.లకు "అద్భుతఘడియ"** T.V కార్యక్రమం '**శుభవార్త**' T.V ఛానల్లో వెలువడును.

అత్యవసరప్రార్థనాఅక్కరలకుఫోన్(0863)2354536,సెల్:09848113886

Email:santhavardhan@yahoo.com.

Web:www.goodnewsmessengers.org.in



**FOR FREE CORRESPONDENCE COURSES WRITE TODAY**

ABUNDANT LIFE STUDIES, P.O. BOX-318, GUNTUR-522004 (CELL:9959952838)

Website:www.abundantlifestudies.org.in

**సమృద్ధి జీవం అధ్యయనాలు**

(ఇంగ్లీష్, తెలుగు భాషలలో)

ఉచిత కరస్పాండెన్స్ కోర్సుల నిమిత్తం నేడే మాకు వ్రాయండి.

మా అడ్రస్: అబండెంట్ లైఫ్ స్టడీస్, పోస్ట్‌బాక్స్-318, గుంటూరు-522004 (ఫోన్:9959952838)



**మీ వీడియో, ఆడియో అక్కరలకై సంప్రదించండి**

**జేకి డిజిటల్స్**

1/2 సూర్యటవర్స్(బెంజిసర్కిల్ వద్ద)
నారాచంద్రబాబునాయుడు కాలనీ
విజయవాడ-520010
(ఫోన్:9849819094)

**For your VIDEO & AUDIO NEEDS VISIT JAKIE DIGITALS, VIJAYAWADA-520010**


# సువార్తలేని కరువు ప్రాంతములు

**10 గ్రామములకు ఒక్క సువార్తికుడు, సంఘకాపరి కూడా లేని సువార్త కరువు ప్రాంతముల విషయములో ఆత్మల భారము కలిగిన సువార్తికులు, సంఘకాపరులు, మిషన్ ఆర్గనైజేషన్స్ మమ్ములను సంప్రదించినచో పై ప్రాంతముల వివరములు తెలియజేసెదము.**




క్విజ్

# ఆగస్టు నెల ప్రశ్నలు 65

పాఠకులను వాక్యపు జ్ఞానంలో పెంచటమే ఈ శీర్షిక ఉద్దేశ్యం.

**119 కీర్తన 22వ భాగముగా ఉన్నది. ఒక్కొక్క భాగము హీబ్రూ బాషలోని 22 అక్షరము విభాగింపబడి యున్నది.**

**1. 119వ కీర్తన మొత్తం బైబిలు యొక్క భావ సారాంశ వచన మేది?**

**2. ప్రతి వచనము దేవుని వాక్యము. ధర్మశాస్త్రము, కట్టడ, ఆజ్ఞ, ఉపదేశము, తీర్పు, అనే మాటలు ఖచ్చితముగా ఉన్నవి. అవి సరియేనా?**

## ఈ నెల పోషకులు :

తన సహోదరి లీల్లి పుష్పం జ్ఞాపకార్ధంగా

| | | |
|---|---|---|
| శ్రీమతి మేరి కమల | బెంగుళూరు | 1000 |
| డా॥ సుగుణ గంగిరెడ్డి | పుల్లివెందుల | 2000 |
| బిషప్.డా॥ఎమ్.ఎస్.శాంతవర్ధన్ | గుంటూరు | 1000 |
| డా॥ పిక్కిలి హుస్సేనయ్య | బేస్తవారిపేట | 1000 |
| శ్రీ యడవల్లి ప్రసాదరావు | వరంగల్ | 1000 |
| శ్రీ జడ్.సి. దేవదానం | కర్నూలు | 1000 |
| శ్రీ భగవాన్ దాసు | కదిరి | 1000 |
| శ్రీమతి కట్టా నాగేశ్వరి | హైదరాబాదు | 1000 |
| శ్రీమతి పద్మా దానియేలు | హైదరాబాదు | 1000 |
| శ్రీమతి చిరి అమ్మజి | ఒంగోలు | 1000 |
| డా॥ ఏబేలు | చెన్నై | 1000 |
| ప్రసన్న భారతి | ఒంగోలు | 800 |
| బ్రదర్ స్టాలీన్ | పంజాప్ | 700 |
| బేతం శెట్టి శంకరరావు | ఒంగోలు | 500 |
| రెవ. డేవిడ్ నీలకాంత్ | నెల్లూరు | 500 |
| శ్రీ సి.ఎ. హ్యారి బెన్నీసన్ | బెంగుళూరు | 500 |
| శ్రీ దైవ కుమార్ | విశాఖ | 500 |
| శ్రీమతి శ్యామల | కొత్తపట్నం | 500 |
| శ్రీమతి కళవతి రాజ కుమార్ | చెన్నై | 500 |
| రెవ. యం.పి. ప్రసన్న కుమార్ | చెన్నై | 500 |
| శ్రీమతి నలందా సాల్మన్ రాజు | హైదరాబాదు | 500 |

<u>జూలై నెల ప్రశ్నలకు జవాబులు:</u>

**1. ఆహారము ఎక్కడి నుండి వచ్చును?**
**జవాబు** : ఆహారము భూమిలో నుండి వచ్చును.
**కీర్తనలు 104 : 15.**

**2. జ్ఞానమునకు మూల మేది?**
**జవాబు** : యెహోవా యందలి భయము జ్ఞానమునకు మూలము. **కీర్తనలు 111 : 10.**

**జవాబులు వ్రాసిన వారు :**

**శ్రీమతి జి. అన్నమ్మదానియేలు (నరసారావుపేట)**
**శ్రీమతి శాంతాగ్రేస్ (మచిలీపట్నం)**
**శ్రీ పల్వాయ్ ధర్మేష్ (వరంగల్)**
**టి. క్రిష్టియానమ్మ (నందికొట్కూరు)**
**శ్రీమతి పి.యమ్. సుశీల (నరసారావు పేట)**
**శ్రీమతి బి. ఆంధ్ర (నిడదవోలు)**
**సి.హెచ్. సంపూర్ణ సాల్మన్ (నరసారావు పేట)**
**శ్రీ పి. యోబు (ముదునూరు)**
**శ్రీమతి నిర్మలా మాత్యూస్ (ఒంగోలు)**

| | | |
|---|---|---|
| రెవ. రాజేంద్ర ప్రసాదు | చెన్నై | 500 |
| శ్రీ కుమార్ స్వామి రెడ్డి | కదిరి | 500 |
| శ్రీ యన్. రంగరావు | హైదరాబాదు | 500 |
| శ్రీ చేబ్రోలు దానియేలు రాజు | నర్సరావుపేట | 500 |
| అపో॥ ఎబినేజర్ | హైదరాబాదు | 500 |
| దేవకురుణమ్మ | చీమకుర్తి | 500 |
| శ్రీమతి యమ్. చంద్రకళ బోయోజు | ఒంగోలు | 300 |
| శ్రీ జంగాల ఆనందం | ఒంగోలు | 200 |
| శ్రీమతి కూచిపూడి సౌభాగ్యం | ఒంగోలు | 200 |
| శ్రీ చిన్న గురవయ్య | మొగుళ్ళూరు | 200 |
| శ్రీ అబ్రహాము శామ్యూల్ శర్మ | పొన్నూరు | 200 |
| శ్రీమతి స్వయంప్రభ, జ్ఞానయ్య | చిలకలూరిపేట | 200 |
| శ్రీ గుత్తికుండ దానియేలు | నర్సరావుపేట | 200 |
| శ్రీమతి పి. నిర్మల కుమారి | నర్సరావుపేట | 200 |
| శ్రీమతి శ్రీదేవి | విజయనగరం | 200 |
| శ్రీమతి పాటిబండ్ల విజయమ్మ | నర్సరావుపేట | 200 |
| శ్రీ బి. విజియం | బేస్తవారిపేట | 200 |

పెద్ద కథ

# విశ్వాసంలో మరో మెట్టు 10

బైబిలు గ్రంధములో రూతు మోయాబు రాజైన ఎగ్లాను కుమార్తె. బోయోజు ఇశ్రాయేలీయుల న్యాయాధిపతి బెత్లేహేమీయుడైన ఇబ్సాను. అటువంటి రాజకుమారి యొక్క హృదయం ఎరిగిన దేవుడు ఆమెను బెత్లేహేమునకు తీసికొని వచ్చి పరిగె ఏరుకొనే హీనస్థితికి తీసికొని వచ్చినందున దాదాపు 30 కేజీల ధాన్యము తను ఒక్కతే మోయగలిగిన శక్తి పొందింది.

ఆరు నెలలు పసికర్ల వ్యాధితో అయిదు వైద్యశాలలో చికత్స పొందిన సామ్యేలు ప్రతి రాత్రి పండుకొనినప్పుడు కడుపునొప్పితో అరుస్తూ ఉండేవాడు. అయితే యేసు ప్రభువును కండ్లార చూచిన తర్వాత జీవితమే మారి పోయింది.

2002 సంవత్సరం జూలై నెల 2 తేదీన నర్సారావు పేట లూథరన్ హైస్కూల్ మాష్టారు చేబ్రోలు సాల్మన్ రాజుగారు ఇలా ఉత్తరం వ్రాశాడు. హృదయ శుద్ధిగలవాడా! నీవు దేవుని చూచావు, నీ వెంత ధన్యుడవు. ఈ లోకములో ఐశ్వర్యవంతు లందరికంటే నీవు గొప్పవాడివి. నీవు దేవుని చూచావుగా! అందును బట్టి అతిశయపడువారు నీకు ఎదురైన వారినందరిని నేను దేవుని చూశాను నువ్వు చూశావా? అని అడుగు. మీకు ఒక విషయము గుర్తున్నదా? ఎవరికి ఏమిత్తునో అది నాయిష్టం అన్నాడు బైబిల్‌లో. సామ్యేలుకు ఆయన ముఖ దర్శనమిచ్చాడంటే ఆయన కిష్టమైనది. కదా!

పెండ్లిలో మీ వాళ్ళందరిని చూస్తుంటే నాకు ఏమని పించిందో తెలుసా? వీళ్ళందరికి ఎంత ఐశ్వర్యమున్నా ఎంత హోదా ఉన్న, వీళ్ళు ఎంత అందంగా ఉన్న, వీళ్ళెవరు దేవుని ముఖాముఖిగా చూడలేదుగా! సామ్యేలు చూసాడు అని పించింది. సామ్యేలు దేవుని చూశాడు అన్న భావన నాలో కల్గినప్పుడల్లా ఏదో తెలియని ఆనందం.

తర్వాత సామ్యేలు ఎక్కడికి వెళ్ళినా తన సాక్ష్యము యేసును కండ్లారా చూచిన సాక్ష్యము చెప్పుతుండేవాడు. తర్వాత ఒక రోజు తను యేసుతో గడిపిన రోజు తన దగ్గరకు వచ్చిన జానెట్ (అమెరికా)తో కలసి పైకి వచ్చిన యవ్వన స్థురాలు సూజన్‌ను పిలిచి, ఆ సాయంకాలం వారు గుడి మెట్లమీద ఉన్న జానెట్ పాస్టర్లని, సూజన్‌ని, సామ్రాట్‌ని కలుసుకొని పైకి తన దగ్గరికి వచ్చేంతవరకు ఎంత సమయము గడచింది లెక్కలు వ్రాశాడు. సరిగ్గా 38 నిమిషాలు అంటే రెండువేల సంవత్సరముల క్రితం కపెర్నహూము సమాజమందిరము నుండి యేసు పేతురు అత్తను స్వస్థపరచిన తర్వాత ఆమె యేసుకు ఉపచారము చేసిన సమయవలోనికి యేసు సామ్యేలును తీసికొని వెళ్ళినట్లుగా గుర్తించాడు.

మార్కు సువార్త మొదటి అధ్యాయము ముప్పయి మూడవ వచనములో “పట్టణమంతయు ఆ ఇంటివాకిట కూడి యుండెను” అనిన సందర్భములోనికి యేసు సామ్యేలును తీసుకొని వెళ్ళినట్లుగా, యేసు ప్రభువును ముఖముఖిగా 35 నిమిషాలు చూసినట్లుగా గుర్తించాడు. ఈ జీవితంలో బ్రతికి యేసుతో గడిపినవాడు ఈ ప్రపంచములో తానొక్కడే అని గుర్తించాడు. ఇంక ఇటువంటి అనుభవములోనికి వెళ్ళిన తర్వాత ఈ లోకములో మనం కోరదగినది ఏమి లేదని గ్రహించాడు. సగము వ్రాసిన, అనారోగ్యము వలన ఆపిన తిమోతి పుస్తకము పూర్తిచేసాడు. వెంటనే “నా చిత్తనుసారుడు” అనే దావీదు చరిత్ర వ్రాయటం ప్రారంభించాడు.

సరిగ్గా అదే సమయంలో చిత్తజల్లు రమేష్ అనే బంధువు ఒక వ్యక్తిని సామ్యేలు ఆఫీస్‌కు తీసుకొనివచ్చాడు. ఆయన పేరు ఇందుపల్లి శ్యాంబాబు ఆయన బలంగా చక్కగా మర్యాదస్తునివలె కనిపించాడు. సామ్యేలు తమ్ముడు జోసఫ్ యొక్క ప్రింటింగ్ వర్కు అంతా విజయవాడలోని గ్రేస్ గ్రాఫిక్స్ ద్వారా చేస్తున్నాడని తెలుసుకున్నాడు. ఆయన విశ్వాసి. దేవునియందు భయభక్తులు కలిగినవాడు. విశ్వాసురాలైన భార్యను కలిగినవాడు. ఆయన సామ్యేలు

పుస్తకాలను ప్రింటింగ్ చేయటానికి ఇష్టపడ్డాడు. అసలు ఇష్టపడటం కాదు, సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఓ రోజు జోసఫ్ గారితో పనిమీద ఒంగోలు వచ్చినప్పుడు నా చిత్తానుసారుడు అట్టమీద బొమ్మ తీసుకొనివచ్చారు సామ్యేలు. ఈ బొమ్మ బైబిలు ప్రకారం లేదండి. బైబిల్లో దావీదు వడిశెలరాయి తగిలి గొల్యాతు బోర్లపడ్డాడు అని ఉంది. ఈ బొమ్మలో గొల్యాతు వెల్లికిలా పడియున్నాడు. బైబిల్లో "దావీదు ఫిలిష్తీయుని మీద నిలుచుండి వాని కత్తి వరదూసి దానితో వాని చంపి, వాని తలను తెగనరికి వేసెను" అని వ్రాయబడింది. కాని ఈ బొమ్మలో దావీదు ఒక కాలు మాత్రం ఫిలిష్తీయుని మీద పెట్టి తన వడిశెలను జయసూచముగా తిప్పుతున్నాడు. ఫిలిష్తీయుని కత్తి ఎక్కడో దూరముగా పడియుంది అన్నాడు.

అందుకు శ్యాంబాబు ఈ ఫోటో దినకర్‌గారి పుస్తకంలో ఉంది అన్నాడు. బైబిలు ప్రకారం లేదు కదండి అన్నాడు. తర్వాత నాలుగు రోజులకు సామ్యేలు ఆఖరి కుమారుడు విజయవాడలో శ్యాంబాబుగారి గ్రేస్‌గ్రాఫిక్స్ ఆఫీసు నుండి సామ్యేలుకు ఫోను చేసి శ్యాంబాబుగారి ఆఫీసులోనే, ప్రవక్త అయిన సమూయేలు గారు దావీదును అతని అన్నల సమక్షములో రాజుగా అభిషేకము చేస్తున్న బొమ్మ ఉన్నది అన్నాడు.

తమ్ముడు జోసఫ్‌గారికి శ్యాంబాబు గారి దగ్గర లెక్క ఉన్నది కనుక ఆ లెక్కలోనే "నా చిత్తనుసారుడు" ప్రింటింగ్ జరుగుతుంది. ఆ సమయములో సామ్యేలు 4వ తమ్ముడు జోనాతాన్ చెన్నై కంపాషన్‌లో సంస్థలో మంచి హోదాలో ఉన్నందున "నిత్యజీవజలము" మాసపత్రిక కుటుంబము కలయిక విజయవాడ ఐలాపురం హోటల్‌లో నడిపిస్తు ఆహ్వానితులకు "నా చిత్తనుసారుడు" పుస్తకము బహుమాన ముగా ఇవ్వబడుతుందని ప్రకటించి సామ్యేలును ఆ కూడికకు హాజరు కావలసినదని ఆహ్వానించారు. అయితే సామ్యేలు అందుకు ఒప్పుకోలేదు.

ఖరీదయిన ఇండ్లుకాని, హోటల్లు కాని, కారు కాని నాకు అలర్జీ నేను రాలేనన్నాడు. కాని నిర్వాహకులు ఒత్తిడి తెచ్చినందున– మీటింగ్‌కు హాజరవుతాను. కాని వేదిక మీదకు రమ్మనకూడదు. ఎటువంటి సంబంధము లేని వానిగా సభ్యులతో కూర్చుంటాను అని చెప్పారు.

ఈలోపల "నా చిత్తానుసారుడు" పుస్తకము ఎవరికి అంకితము ఇవ్వాలి? సామ్యేలుకు పబ్లిక్‌లో ఎటువంటి పరిచయాలు లేవు. "నిత్యజీవజలము" మాసపత్రికలో కూడ ఎటువంటి హోదా లేదు. అందువలన ఆ పుస్తకాన్ని ఎవరయిన దైవజనునికి అంకితమియ్యాలని శ్యాంబాబు గారిని అడిగాడు. ఓ సాయంకాలం సామ్యేలు విజయవాడలో ఉండగా శ్యాంబాబుగారు ఫోను చేసి గ్రేస్ గ్రాఫిక్స్‌కి రమ్మన్నారు. ఈ మధ్యకాలంలో గ్రేస్ గ్రాఫిక్స్ శ్యాంబాబుగారి ఇల్లు సామ్యేలుకు సొంతమయినట్లుగా ఉండినది. బొకినాల ఇశ్రాయేలుగారు అక్కడ ఉన్నారు. వారి సాక్ష్యం విన్నప్పుడు, దేవుడు సరయిన వ్యక్తిని చూపించాడు అని సామ్యేలు సంతోషపడ్డాడు. మే నెల 1వ తేదీ 2002న ఐలాపురం హోటల్‌లో సభకు హాజరయ్యాడు సామ్యేలు. "నిత్యజీవ జలము" క్రైస్తవ ఆధ్యాత్మిక మాసపత్రిక విజయవాడ చందాదారులతో కూర్చుని ఉన్నారు. ఒక వ్యక్తి కొడవటికంటి గారి రచనలు గురించి మాట్లాడారు. సామ్యేలు ఆ సభలో వెనుకాల కూర్చుని ఉన్నాడు. ఆ సభకు హాజరయిన వారిలో పదిమందికి మాత్రం సామ్యేలు తెలుసు. ఇంతలో సభికులలో ఒకరు లేచి అయ్యా! మాకు "కొడవటికంటి" వారిని చూపించండి అని అరచాడు. వెంటనే స్టేజిమీద కూర్చున్న రాజు గారు అయ్యా! సామ్యేలుగారు ఇలా రండి సార్! అని నాలిక కొరుక్కున్నాడు. ఆయన మాట తప్పాడు. అయినా సామ్యేలు లేచి స్టేజిమీదకు వచ్చాడు.

నేను రచయితను కాను. కాని ప్రభువు నాతో కొన్ని పుస్తకాలు వ్రాయించాడు. ఆ పుస్తకాలు నేనే చదువు కుంటాను. నా దగ్గర బ్యాంకులో ఏమీ డబ్బులు ఉండవు. అయినా ప్రభువు ఎవరినో ప్రేరేపించి ఇప్పటికి అయిదు పుస్తకాలు ప్రింటు చేయించాడు. నేను క్రైస్తవ పుస్తక షాపులో నా పుస్తకాలు అమ్మకమునకు పెట్టలేదు. అయినా మొదటి రెండు పుస్తకాలు ప్రతులు అయిపోయాయి.

**(సశేషం)**

సాక్ష్యము

# ఆలోచన కర్త - ఆలోచన ఇచ్చాడు

శ్రీమతి రత్నకుమారి, కరీంనగర్

దేవుని నామానికి స్తోత్రములు! నా జీవన యాత్రలో నా యేసుప్రభువు సహాయం లేకుండా నేను అడుగు ముందుకు వేయడం నాకు చాలా భయం. ఒకసారి నేను ఒక సమస్యలో చిక్కుకున్నాను.

అదేమంటే నేను కరీంనగర్ నుండి ఇబ్రహీం పట్నం స్కూలుకు వెళ్ళేటప్పుడు నేను రికార్డు అసిస్టెంటును. మా హెడ్ ఆఫీసు కరీంనగర్ జిల్లా పరిషత్. కాబట్టి మా స్కూల్‌లో స్టాఫ్‌కి ఎప్పుడు ఎవరికొ ఒకరికి జిల్లాపరిషత్‌లో ఏదో ఒక పని ఉండేది. కాబట్టి నాకు రెండు రోజులు ఆన్‌డ్యూటీ ఇచ్చేవాళ్ళు. నేను వాళ్ళు చెప్పిన పని కరీంనగర్‌లో చేసి, రెండు రోజులకు స్కూలుకి వెళ్ళేదాన్ని. ఒక రోజు ఇన్‌చార్జ్ హెచ్.యమ్ గారు నాకు ఒక ఫైల్ ఇచ్చి కరీంనగర్‌లోని ఒక స్కూల్‌లో ఇవ్వమన్నారు. నేను ఫైల్ తీసుకుని ఇబ్రహీంపట్నంలో బస్సు ఎక్కి మెట్‌పల్లిలో దిగి, మరలా కరీంనగర్ బస్సు ఎక్కాలి. ఆ రోజు ఇబ్రహీం పట్నంలో నేను ఎక్కిన బస్సులో చాలా రద్దీగా ఉంది. నిలబడి ఉన్న చేతిలో ఫైల్ హ్యాండ్‌బ్యాగ్ చాలా బరువుగా ఉన్నాయి. అందుకని నేను ఫైల్‌ని నా ఎదురుగా ఉన్న బస్సులో లగేజి పెట్టుకునే స్థలంలో పెట్టాను. మధ్యలో సీటు ఒకటి ఖాళీ అయితే నేను ఆ సీట్లో కూర్చున్నా. మెట్‌పల్లి రాగానే కరీంనగర్ బస్సు రెడీగా ఉంది. త్వరగాపోయి బస్సులో కూర్చున్నాను. దాదాపు ఒక గంట ప్రయాణం తరువాత నాకు ఆ ఫైల్ గుర్తుకు వచ్చింది.

ఆ ఫైల్ నేను ఇబ్రహీంపట్నం, మెట్‌పల్లి బస్సులో మర్చిపోయాను. అంతే నా గుండె ఆగిపోయినంత పనైంది. చెప్పరాని భయం, ఆందోళన ఏమి చెయ్యాలి నేను తిరిగి మెట్‌పల్లికి వెళ్ళినా, ఆ బస్సు మరలా ఇబ్రహీంపట్నం మీద నుండి గుమ్మిర్యాల గ్రామానికి పోతుంది. తిరిగి రావాలంటే దాదాపు రెండు గంటల టైం పడుతుంది. అప్పటికి సాయంకాలం ఆరుగంటల మూప్పైయిదు నిమిషాలు అయింది. నేను ఇప్పుడు కరీంనగర్‌కు బయలుదేరితే కాని చేరుకునే సరికి ఎనిమిదిన్నర అవుతుంది. ఆ బస్సుకోసం ఎదురుచూస్తే చాలా టైం అవుతుంది. నేను ఈ సమస్యను ఎలా గట్టెక్కగలను? జగిత్యాలలో బస్సు పది నిమిషాలు ఆగుతుంది. దిగి ఆ సార్‌కి ఫోన్ చేస్తే అంతా గందరగోళం. మళ్ళి నాకు ఆన్‌డ్యూటీ దొరకదు. వెనక్కి వెళ్ళాలంటే టైమ్ లేదు. ఇంటి దగ్గర నా కొడుకు ఏడుస్తాడు. ఎలా? సాతాను రకరకాల ఆలోచనలు ఇస్తున్నాడు. అవి చేయడం వల్ల నాకు తీరని నష్టం.

నేను ప్రార్ధన చేసుకున్నాను. ప్రభువా! ఈ పిచ్చి, పిచ్చి ఆలోచనలు ఆపెయ్యి అని ఒక్క క్షణం కళ్ళు మూసుకున్నాను. నాకు ఒక్క వాక్యం గుర్తుకు వచ్చింది. యెషయా 9 :6లో ఆశ్చర్యకరుడు, ఆలోచన కర్త. ఆ మాట పదే, పదే నా చెవులలో మారు మ్రోగింది. వెంటనే 'ఆలోచన కర్త, నాకు మంచి ఆలోచన ఇచ్చి నన్ను ఆదుకో' అని ప్రార్ధించాను.

నా ఫ్రెండ్ పద్మ కోవర్కర్ అప్పట్లో జనాభా లెక్కల డ్యూటీలో ఉంది కాబట్టి ఆమె ప్రొద్దునే మొదటి బస్సుకి మెట్‌పల్లిలో బస్సు ఎక్కి ఇబ్రహీంపట్నంలో స్కూల్‌కి వెళ్ళాలి. ప్రభువు నాకు ఇచ్చిన ఆలోచన "నువ్వు పద్మకి ఫోన్ చేసి బస్‌స్టాండ్‌లో మైకు దగ్గర కుర్చోనే వ్యక్తిని కలిసి నిన్న బస్సులో ఒక ఫైల్ మర్చిపోయాం మీ దగ్గర ఉన్నాదా! అని అడగమను. ఆయన ఫైల్ ఇస్తాడు!" అనే ఆలోచన ఇచ్చాడు. నేను కరీంనగర్‌లో దిగి పద్మకి ఫోన్ చేసి నాకు ప్రభువు ఇచ్చిన ఆలోచనే చెప్పాను. సరే, అలాగే చేస్తా అంది. ఆమె స్కూల్‌కి వెళ్ళి ఇంటికి తిరిగి వచ్చేటప్పటికి సాయంత్రం ఏడు గంటలౌతుంది. ఇప్పటిలా, అప్పుడు సెల్ ఫోన్లు లేవు, ఆమె ఇంటికి వచ్చేంత వరకు ఉపవాస ప్రార్ధనలో ఉన్నా. ఎప్పుడు సాయంత్రం అవుతుందా! అని ఎంతో ఆదుర్దగా ఎదురు చూశాను. ఏడు అవుతానే ఫోన్ చేశాను.

పద్మ అనింది. రత్నకుమారి నువ్వు చెప్పినట్లే జరిగింది. నేను ఎనౌన్సర్ దగ్గరకు వెళ్ళగానే ఆ ఫైల్‌ను

నాకు ఇచ్చి ఇది సాయంత్రం లాస్ట్‌బస్‌లో మేము అంతా చెక్ చేసినప్పుడు మాకు దొరికింది. ఎవరో ఉద్యోగస్తులు పోగొట్టుకున్నారని మేము దాచాము అని నాకు ఇచ్చారు. నేను మన స్కూల్‌లో ఎవరు చూడకుండా ఒక కవరు కొని అందులో ఉంచి భద్రంగా తెచ్చాను అన్నది.

దేవుని నామానికి స్తోత్రం! మనకు ఆయన అన్ని సమయాలలో చాలిన దేవుడు మనం అనేకులను సలహాలు అడుగుతాము. మంచిదే కాని, మన ప్రభువు ఇచ్చే ఆలోచన విజయాన్నిస్తుంది. ఆ రుచి చూచిన నేను ఎవ్వరి సలహాలను పాటించడం మానేశాను. ప్రార్థన పూర్వకంగా నా ఆలోచనకర్త వైపు చూచి నిర్ణయం తీసుకుంటున్నాను. దేవునికి కృతజ్ఞత స్తుతులు చెల్లించుచున్నాను. దేవునికి స్తోత్రం!

**(సమాప్తం)**

## 27 వ పేజి తరువాయి భాగం

ఏకీభవిస్తారు. ఇదే పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా పనిచేసిన బాపట్ల వాస్తవ్యులు శ్రీ చావలి అన్నాజిరావు గారు అనేక సందర్భాలలో మాట్లాడుతూ మీ స్కూలు బోర్డులపై వ్రాస్తూ ఉంటే ఇంకా వ్రాయాలని అనిపిస్తుందే కానీ విసుకు అనిపించదు అంటూ ప్రశంసించేవారు. ఈ నాటికీ ఆ బోర్డులు అలాగే ఉన్నవి. చతురస్రాకారము గల ఈ బిల్డింగు లోపల, మధ్యలో ఒక పెద్ద వేపచెట్టు. దాని చుట్టూ అరుగు. ఇవన్నీ మరిచిపోలేని తియ్యని గుర్తులు.

1932వ సంవత్సరం అప్పటి అమెరికన్ మిషనరీ గారైన రెవ.ఎ.టి.ఫిష్‌మెన్ దొరగారు ప్రారంభించిన ఈ హైయ్యర్ గ్రేడు టీచర్సు ట్రైనింగు స్కూలు వృద్ధి చెందుతూ చివరకు సెకండరీ టీచర్సు ట్రైనింగు స్కూలుగా, ప్రకాశం, కర్నూలు, గుంటూరు, నెల్లూరు జిల్లాలలో తన ఉనికిని వైభవాన్ని చాటుకున్నది.

**(సశేషం)**

## 11వ పేజి తరువాయి భాగం

అలా ఉండిపోలేదా? అని ప్రశ్నిస్తారు.

భక్తి అంటే గుడ్లప్పగించి కిక్కురుమనకుండా గంటలకొద్ది ఉండిపోవడమే నంటావా?

పాస్టర్‌గారు గృహదర్శనానికి ఏ యింటికైనా వెళ్ళారే అనుకో వాళ్ళపని అంతే! వాళ్ళు కొన్ని గంటలపాటు బలవంతపు శ్రోతలు కావలసిందే సుమా!

ఒకసారి ఏం జరిగిందంటే, సంఘస్తుల్లో ఒకరి ఇంట స్తుతి ప్రార్థన జరుగుతుంది. ఆ సాయంకాలపు స్తుతి కూటానికి త్వరగా వస్తే, త్వరగా ముగిస్తానని పాస్టర్‌గారు ఇచ్చిన హామీ మేరకు చాలామంది త్వరగానే వచ్చారు. కాని సంఘస్తుల ఆశ ఎప్పట్లాగే నెరవేరలేదు. స్తుతికూటం, స్తుతి కూటమైపోయింది. పాస్టర్‌గారు అందరూ బెదిరిపోయేలా అనర్గళంగా ప్రసంగిస్తూ ఉండగా కరెంట్ పోయింది. ఈలోగా కీర్తన పాడమన్నారు పాస్టర్‌గారు. పాటపాడుతూ ఉండగా కరెంట్ వచ్చింది. అప్పుడు అక్కడ ఎవరున్నారని అనుకున్నావు? పాస్టరు గారి శ్రీమతిగారు, స్తుతి కూటపు కుటుంబ సభ్యులు, ఎదురుగా స్వీటు బుట్ట! అలా ఉంటాయి గొప్ప బాధకుల ధోరణులు అంది కుర్చీ.

"నిజమే కుర్చీ! బోధ అనేకుల్ని క్రీస్తు వైపు ఆకర్షించేదిగా ఉండాలి. ఒక్కసారి వచ్చినవాడు 'బాబోయ్ మళ్ళీ రాకూడదు' అని అనుకునేలా ఉండకూడదు. ఏమైనా నీవన్నట్టు బోధకులు బాధకులైపోకూడదు!" అన్నాను.

"ఈ సంగతి ఓ కనువిప్పు కథగా వ్రాయవూ?" అనింది కుర్చీ.

"అలాగే కుర్చీ! వ్రాయవలసిన మంచి ఇతివృత్తాన్నిచ్చావు. రేపే కథ వ్రాసి 'స్వర్ణదీపిక' కు పంపిస్తాను" అన్నాను.

"థ్యాంక్స్ మిత్రమా! ఆరాధన మొదలైతోంది అదిగో" హెచ్చరించింది కుర్చీ.

నేను కుర్చీతో సంభాషణ ముగించి ప్రారంభ కీర్తనతో శృతి కలిపాను.

**(సమాప్తం)**

# ప్రయాణంలో ఓ మజిలి

సహోదరుడు భగవాన్ దాస్‌గారు కదిరిలో బ్యాంక్ మేనేజరుగా పనిచేస్తూనే, కదిరి టౌన్ డినామినేషన్స్ కూడికకు ప్రసిడెంటుగా నెలకి ఒకసారి సభ జరిపిస్తారు. వారికి సొంత సంఘము ఉంది.

వారి ఆహ్వానము మేరకు జూన్ 22 సాయంకాలం ఒంగోలులో బయలుదేరి 23 ఉదయం వయా, తిరుపతి, కదిరి చేరి మరలా ఆ రోజే సాయంకాలం కదిరిలో ఒంగోలుకు బయలుదేరి, తిరుపతి బస్‌లో తిరుపతి వచ్చి, తిరుపతిలో పైన చెప్పబడిన బస్సులో ఒంగోలు బయలుదేరాను.

కండక్టరు వచ్చినప్పుడు నా క్వాట్ కార్డు అతని చేతికిచ్చి, అయిదుందల నోటు అతనికిస్తూ ఒంగోలుకి టిక్కెటు ఎంత? అని అడిగాను. అతను క్వాట్ కార్డుని, అయిదుందల నోటు యొక్క యదార్థతను పరిక్షిస్తూనే నూట అరవై ఆరు అన్నారు. అప్పుడు నేను నా చేతి మడతలు విప్పి తీసి యాభై రూపాయల నోటు రెండు పదిరూపాయల కాగితాలు అతనికిచ్చి నాలుగు వందలు ఇమ్మన్నాను. అతను యాభై రూపాయల కాగితం రెండు పదిరూపాయల కాగితాలు తన చేతిలోనికి తీసికుని తన క్యాష్ బ్యాగ్‌లో వేసికుని, నేను ఇచ్చిన యాభై రూపాయల కాగితం, నాలుగు రూపాయలు, మూడు వందలు ఇచ్చాడు. అదేంటి నువ్వు నాకు నాలుగు వందలు ఇవ్వాలి కదా! అన్నాను.

అతను వెంటనే నా చేతిలో నుండి అతను నా కిచ్చిన మూడు వందలు యాభై తన చేతిలోకి తీసుకోని, మీరు ఇచ్చినది అయిదు వందలు. టిక్కెట్టు నూట అరవై ఆరు పోతే, నాలుగు రూపాయలు మీ కిచ్చాను, ఇవిగో మూడువందల యాభై సరిపోయిందిగా అన్నారు.

నేనిచ్చిన యాభై నా కిస్తారేంటి అన్నాను. ఈ యాభై మీరిచ్చినదైతే తర్వాత నేను బ్యాగ్ లెక్కవేసి ఎక్కువగా ఉంటే ఇస్తాను అని వెళ్ళబోయాడు. నేను లేచి, ముందు లెక్క చెప్పి వెళ్ళండి అన్నాను.


నేను డబ్బులు నా షర్టు పొడుగు చేతుల్లో మడచి పెడతాను. ఈ యాభై ఆ మిగతా నోట్ల మడతల్లో ఇమిడి పోయింది అని చేతి మడతల్లో నుండి డబ్బులు తీయబోతే, అతను వెన్నక్కి వెళ్ళిపోతూ పెద్దగా మాట్లాడుతున్నాడు.

నేను నిలుచున్నప్పుడు నా కుడిరొమ్ము మీద "యేసుక్రీస్తు అందరికి ప్రభువు" అనిన మాట బాడ్జి ఉంది. యాదార్థాన్ని నిరూపించటానికి ఇలా గొడవ వేసుకోవటం యేసుప్రభువుకు ఇష్టం ఉండదు. ఇప్పుడు నేను మౌనంగా కూర్చుంటే కండక్టరు చెప్పే అబద్ధం నిజమౌతుంది. నేను మోసగాడినిగా బస్‌లో ఉన్నావారు అనుకుంటారు. అయినా పరవాలేదు. యేసుప్రభువు చూస్తున్నాడు అని మాట్లాడకుండా కూర్చున్నాను. అతన్ని క్షమించి, మంచిగా మరాలను కున్నాను. కాని, అతను ప్రవర్తించిన తీరు, అతను ఇప్పుడు నా విషయమే కాకుండా! ఈ విధంగా ప్రయాణీకులతో ప్రవర్తించి, డబ్బు తీసుకోవటం అలవాటని నాకు అర్థమైంది.

వయస్సులో పెద్దవాడిని, చదువుకొనిన వాడిని. నన్ను తికమకలు పెట్టే విధంగా నా చేతిలోని డబ్బును అతను తీసుకుని గారడి చేస్తున్న వానివలె మోసం చెయ్యబోయాడు. ఆ సంగతి నాకు తెలిసినా నేను ధరించిన "యేసునామము" నిమిత్తం మౌనంగా ఉండిపోయాను.

అయినా ఇటువంటి కండక్టర్‌ల వలన ప్రయాణీకులు భవిష్యత్తులో మోసపోకుండేందుకు "హన్నాకృప" పాఠకులకు తెలియజేయాలని ప్రచురిస్తున్నాను. కండక్టరు మోసాన్ని మరునాడే కార్పొరేషన్ వారికి తెలియపరచగలను. అందుకు నాకు పరిచయస్థులైన ఆర్.టి.సి. అధికారులు, నాకు స్నేహితులున్నారు.

"నా ప్రక్కన కూర్చున్న వ్యక్తి, మీరు కదలకుండా కూర్చున్నారే డబ్బులు వదులుకుంటారా ?" అని అడిగాడు. దేవునికి అప్పజెప్పాను అని నా బాడ్జి చూపిస్తూ, దేవుడే చూసుకుంటారు అన్నాను.



# బైబిల్ యొక్క విశేషములు

ఆలూరి నిర్మలా మాత్యూస్, ఒంగోలు

**ఈ పరిశుద్ధ గ్రంధము చదువువారును, వినువారును, గ్రహించువారును, ఇందులో వ్రాయబడిన సంగతులు గైకొని వాటి ప్రకారము జీవించువారు ధన్యులు.**

గ్రంధకర్తలు - 40

మొత్తము గ్రంధములు - 66

మొత్తము అధ్యాయముల - 1189

మొత్తము వచనములు - 31175

మొత్తము పదాలు - 8,10,677

మొత్తము అక్షరములు - 35,66,480

పెద్ద గ్రంధము - కీర్తనలు (150 అధ్యాయములు)

పెద్ద అధ్యాయము - కీర్తనలు 119 (176 వచనములు)

పెద్ద వచనము - ఎస్తేరు 8:9

పెద్ద పేరు - మహేరు షాలాల్ హాష్ బజ్ (యెషయ8:1)

చిన్న గ్రంధము - 2 యోహాను

చిన్న అధ్యాయము - కీర్తనలు 117

చిన్న వచనము - యోహాను 11:35

మధ్య గ్రంధాలు - మీకా, నహూము

మధ్య అధ్యాయము - కీర్తనలు 118

మధ్య వచనము - కీర్తనలు 118:8,9

## పాత నిబంధన

మొత్తము గ్రంధములు - 39

మొత్తము అధ్యాయములు - 929

మొత్తము వచనములు - 23141

మొత్తము పదాలు - 602585

మొత్తము అక్షరాలు - 2728100

పెద్ద గ్రంధము - కీర్తనలు

పెద్ద అధ్యాయము - కీర్తనలు 119

పెద్ద వచనము - ఎస్తేరు 8:9

చిన్న గ్రంధము - ఓబద్యా

చిన్న అధ్యాయము - కీర్తనలు 117

చిన్న వచనము - 1 దినవృత్తాంతము 1:25

మధ్య గ్రంధము - సామెతలు

మధ్య అధ్యాయము - యోబు 20

మధ్య వచనము - 2 దినవృత్తాంతము 20:17,18

## క్రొత్త నిబంధన

మొత్తము గ్రంధములు - 27

మొత్తము అధ్యాయములు - 260

మొత్తము వచనములు - 7957

మొత్తము పదాలు - 180552

మొత్తము అక్షరములు - 838380

పెద్ద గ్రంధము - లూకా

పెద్ద అధ్యాయము - లూకా 1

పెద్ద వచనము - ప్రకటన 20:4

చిన్న గ్రంధము - 2 యోహాను

చిన్న అధ్యాయము - 1 యోహాను 1 అధ్యాయము

చిన్న వచనము - యోహాను 11:35

మధ్య గ్రంధము - 2 థెస్సలోనీకయులకు

మధ్య అధ్యాయము - రోమా 8,9

మధ్య వచనము - అపో.కా. 27:17

# చల్లని పానీయము - వేడి ఫలహారము

**డా॥ లిలియన్ స్టాన్లీ**

ఆదివారపు పాఠశాలలో పాఠాలు నేర్పించు పంతులమ్మ ఒకరు ఇశ్రాయేలీయులు అరణ్యము గుండా ప్రయాణము చేయుట, వారికి ఆహారము నీళ్ళులేకపోవుట గూర్చిన కథను వివరముగా చెప్పుచుండెను. ఇంతలో ఒక యౌవ్వనుడు లేచి, “ఎందుకు టీచర్? మెక్‌డొనాల్డ్స్ వారి అల్పాహారశాల అక్కడ లేకుండెనా?” అని అడిగాడు. యుగాలు ఎంత వేగముగా మారుచున్నవి కదా! మా చిన్నతనంలో మేము రెండు నెలలకొకసారి ఐస్‌క్రీమ్‌తో పండుగ చేసుకొనుచుంటిమి. అల్పాహారశాలల్లో తినడమంటే అది మాకు ఒక వైభవమైన సందర్భమై యుండినది. గనుక అటువంటి సందర్భాల్లో చిన్న పిల్లలమైన మేము సంబరంతో గంతులు వేసేవారము. కానీ ఈ రోజుల్లో, ఐస్‌క్రీమ్ అమ్మే అబ్బాయి ప్రతిరోజు తన గంట మ్రోగిస్తూ పిల్లలను మభ్య పెడుతూ ఇళ్ళ ప్రక్క గుండా వెళ్తుంటాడు. వీధుల్లోని ప్రతి మూలలో మిఠాయిలు, నోరూరించే భక్ష్యాలు అమ్మే కొట్టు ఉంటుంది. వడ, బజ్జీలు అమ్మే వారి బండి కూడా ఉంటుంది. కొన్నిసార్లు కుండబొజ్జలున్నవారు మౌనంగాను నిదానంగాను ప్రాణం తీసే వీటన్నిటిని గుటుక్కున మ్రింగడము గమనిస్తూ నేను ఆశ్చర్యముతో అలాగే నిలబడి ఉంటాను.

నన్ను నేను విమర్శించుకొనక మునుపు నేను మిమ్ములను విమర్శించను. నా ఆహారపు అలవాట్ల విషయములో నేను చాలా జాగ్రత్తగా ఉంటిని. ఇరవై ఎనిమిది సంవత్సరాల వయస్సులో మధుమేహము నాలో తీవ్ర స్థాయిలో ఉండినదని నేను కనుగొన్నాను. ఆ రోజు ఎంతో ఏడ్చాను. అయితే నేను ఏడ్వడముతోను ప్రార్థన చేసుకొనుటకును, వ్యాయామము చేయుటకును మొదలు పెడితిని. ఎనిమిది సంవత్సరాలు గతించిపోయాయి. అప్పుడు ఒక నాటి ఉదయం పరీక్షించి చూచుకున్నాను. ఆ మధుమేహము మాయమైపోయింది. దేవునికి వందనములు చెల్లించాను. వ్యాయామము కొనసాగించాను. కానీ ఆహార నియమాలలో కొంచెము సడలింపు చేసుకున్నాను.

మూడు సంవత్సరాల నాడు నా రక్తపోటు మామూలు కంటె ఎక్కువైందని మా వైద్యుడు చెప్పాడు. వెంటనే చికిత్స కూడ ప్రారంభించాడు. అయితే నా రక్తపోటు అకస్మాత్తుగా మామూలు కంటె తక్కువైనది. గనుక ఆయన చికిత్సను నిలిపివేశాడు. నేను మాత్రం బిర్యాని, ఎగ్‌పఫ్‌లు, వేపుళ్ళు మామూలుగా కొనసాగించాను. మూడు సంవత్సరాల వరకు నా రక్తపోటు తగ్గుస్థాయిలోనే ఉండినది. కానీ నా రక్తపోటు మరలా ఎక్కువైందని గత నెలలో నా వైద్యుడు చెప్పాడు. ఒక వారము రోజుల తరువాత మరలా పరీక్షిస్తానన్నాడు. నేను “ప్రభువా! నాకు ఇంకొక్క అవకాశ మివ్వండి” అని మనఃపూర్వకముగాను, పట్టుదలతోను ప్రార్థించాను. ఆహారపు అలవాట్లను మార్చుకున్నాను. నియమిత ఆహారమును తీసుకున్నాను. దేవుడు నా మొర ఆలకించాడు. మరుసటి వారము మరలా నా రక్తపోటును పరీక్షించి చూచినప్పుడు అది పూర్తిగా మామూలు స్థాయికి చేరుకున్నది. ఈనాడు అరవై నాలుగు సంవత్సరాల వయస్సులో, నేను దేవుని కృపవలన మంచి ఆరోగ్యమును కలిగియున్నాను. దేవునికి స్తోత్రం!

అందరు నా వలె అదృష్టవంతులై యుండక పోవచ్చును. రోగ చికిత్స కంటే రోగ నిరోధకము ఉత్తమము. నీవు సామాన్య జ్ఞానముతోను, ఆత్మనిగ్రహముతోను ప్రాణాంతకమైన కొన్ని వ్యాధుల నుండి తప్పించుకోగలవు. మిఠాయిలు, తీపిగా నుండు పానీయములు, నూనెలో ముంచబడి వండిన తినుబండారాలకు ‘వద్దు’ అని చెప్పవలెను. ఇంటిలో వండిన మంచి ఆహారమును ఆరగించినప్పుడు, రోజుకు మూడుసార్లు కూరగాయలు,ఆకు కూరలు, పండ్లు ఎక్కువగా తినుము. అల్పాహారము తినాలని నీకు అంతగా ఆశ పుట్టినట్లయితే, పండ్లు, పెంకు గల కాయ గింజలు, కాయధాన్యముల గంజలు లేదా చెరుకు రసము, మొక్కజొన్న పొత్తుల వంటి సహజ ఆహార పదార్థాలను తీసుకొనుము. నీళ్ళు పుష్కలముగా త్రాగుము.

కనీసము వారమునకు ఒక్కసారైనా ఉపవాసము ఉండుము. చల్లని, తీయని పానీయములు త్రాగుటకును, వేడి వేడి తినుబండారాలు తినుటకును యౌవ్వనులు ప్రలోభ పెట్టుచున్న పోకడ వారి శీఘ్ర మరణమునకు దారితీయు చున్నది. నేను వినోదావకాశాలను చెడగొట్టుదానను కాను కానీ, అందరి ఆరోగ్యము గూర్చిన అమిత అభిలాష గలదానినై ఇలా చెప్పుచున్నాను. అతిపుష్టికరమైన ఆహారములను అరుదైన సందర్భముల నిమిత్తము వాయిదా వేసియుంచుము. ఇటువంటి ఆహారపదార్ధములను క్రమము తప్పక అపరిమితముగా సేవించుట ఆరోగ్యమునకు చాలా అపాయకరము.

ప్రపంచమందంతటను తిండిపోతుతనము తీవ్రముగా విస్తరించుచున్నది. ఆకలి చేత మరణించుచున్న వారు ఎక్కువగా ఉన్నారు. ఏలీ స్థూలకాయముగలవాడై యుండెను. అయితేనేమి? అతని ఆహారపు అలవాట్లను అతని కుమారులు కూడా అలవర్చుకొన్నారు. అట్టి(చెడు) అలవాటు వలన బల్యర్పణ అర్పింపబడుట ముగియునంత వరకైనను వారు వేచియుండలేకపోయారు. పైగా, వారు ఉడకబెట్టిన మాంసమును కాదుగాని, నూనె రాయబడి చక్కగా కాల్చబడిన మాంసము కావాలన్నారు. అది కూడా, 'ఇప్పుడే కావాలన్నారు' (1సమూ 2:13-17) ఏమి జరిగినది? ఒక విషయములో ఆత్మనిగ్రహము లేకపోవుట వలన ఇతర విషయములలోను ఆత్మనిగ్రహము లేకుండా పోయినది.

"సుఖభోగములయందు వాంఛగలవానికి లేమి కలుగును. ద్రాక్షారసమును, నూనెయు వాంఛించువానికి ఐశ్వర్యము కలుగదు" (సామె 21:17). ఔను! ఆరోగ్యము విషయములో లేమి కలుగును. "నీవు ఏలికతో భోజనము చేయ కూర్చుండినయెడల, నీవెవరి సమక్షమున నున్నావో బాగుగా యోచించుము. నీవు తిండిబోతువైన యెడల నీ గొంతుకకు కత్తి పెట్టుకొనుము. అతని రుచిగల పదార్ధములను ఆశింపకుము. అవి మోసపుచ్చు ఆహారములు" (సామె 23:1-3)

ఆకలి తీర్చునట్లు అగుపించుచు నిన్ను ఆకర్షించినను ఆరోగ్యమును పాడుచేయు ఆహార పదార్ధములు మోసకరమైనవి. మనమందరము మరణము వైపు నడుచుకుంటూ వెళ్ళుచున్నాము. అది మంచిదే. కానీ, మనము దాని వైపు పరుగులు తీయవలసిన పనిలేదు. అందింపబడిన ఆహ్వానము మేరకు విందులకు, వినోదాలకు వెళ్ళినప్పుడు ఇంద్రియ జ్ఞానముతో విందారగించుము. "ద్రాక్షారస సహవాసము చేయకుము" (సామె 23:20). పీకల వరకు మెక్కవద్దు. "తేనె కనుగొంటివా? తగినంత మట్టుకే త్రాగుము. అధికముగా త్రాగినయెడల కక్కి వేయుదువేమో" (సామె 25:16). మీరు మీ ఆరోగ్యమునకు హాని కలిగించు చర్యలు చేపట్టవద్దని విజ్ఞప్తి చేయుచున్నాను.

యేసు ఒక శక్తిశాలియై యుండెను. ఆయన చక్కగా భోజనము చేసాడు. ఉపవాసమున్నాడు. ఆయన లావైన వాడుగా, క్రిందికి వ్రేలాడుచున్న బొజ్జ గల వానిగా ఉన్నట్లు నీవు ఊహించుకొనగలవా? ఆయన 'వయస్సు' నందును వర్ధిల్లెను. ముప్పై సంవత్సరాల వయస్సు వచ్చునంత వరకు ఆయన వజ్రంగియై యుండెను. ఆయన ఒక్కడు ఒకే సమయములో అనేక మంది పురుషులను కొరడాతో కొట్టుచు వారిని వెలుపలికి గెంటివేయుటను నీవు ఊహించుకొనగలవా? నేటి చలనచిత్ర జీవిత హీరోలు నిజ జీవితములో ఆయన ముందర పూర్తిగా ఓటమి పాలౌదురు.

అతిగా తినుట వలన మనము మందకొడి మనస్సున్న వారమగుదుము. అందువలన మన మనస్సులు తప్ప తాగిన మైకముతో నిండినవై యుండకూడదని అనగా, ముందువెనుకలు చూడకుండా తినకూడదని మనము హెచ్చరింప బడియున్నాము. లేదంటే, అట్టి పరిస్థితిలో మనమున్నట్లయితే కారు యొక్క ముందు భాగములో నుండు కాంతి వంతమైన దీపముల వెలుగులో పట్టుకొనబడిన దుప్పి వలె అకస్మాత్తుగా వచ్చు ఆయన రాకడ దినమున దొరికి పోదుమని స్పష్టమగుచున్నది (లూకా 21:34; 12:45)

చదువరులందరికీ సుఖదాయకమైన సుదీర్ఘ ఆయుష్షును దేవుడనుగ్రహించునుగాక!

**'దీవెన' పత్రిక సౌజన్యంతో**

# కీ॥శే॥ వై.యస్. చిన్నకొండా రెడ్డి

పాస్టర్ పి. ఐజక్ వరప్రసాద్, సి.యస్.ఐ. చర్చ్, పులివెందుల

కీ॥శే॥ యెదుగూరి సందింటి చిన్నకొండారెడ్డి గారు 1913 సం॥ జూలై 13వ తేదిన కడప జిల్లా పులివెందుల తాలుకా బలపనూరు గ్రామం నందు కీ॥శే॥ వై.యస్. వెంటకరెడ్డిగారు, కీ॥శే॥ శ్రీమతి లక్ష్మమ్మగార్లకు జన్మించారు.

వీరు జన్మించిన నాటికి వీరి తల్లిదండ్రులు హైందవ మతంలోనే ఉన్నారు. 1925 సం॥లో వీరి తండ్రి వై.యస్. వెంటకరెడ్డిగారు యేసుక్రీస్తును తన స్వంత రక్షకునిగా అంగీకరించి, బాప్తీస్మమును పొంది, క్రైస్తవ విశ్వాసిగా మార్పుచెందారు. అంటే అప్పటికి చిన్న కొండారెడ్డి గారి వయస్సు పన్నెండు సంవత్సరాలు. తన తండ్రి బాప్తీస్మం పొందిన సమయంలోనే తండ్రితో పాటు కొండారెడ్డి గారు కూడా బాప్తీస్మం పొందారు. తండ్రి యొక్క క్రైస్తవ విశ్వాస జీవిత ప్రభావం, నెమ్మదిగా చిన్న కొండారెడ్డి గారిపై బహుబలంగా ఏర్పడింది. కుటుంబంలో నిత్యం కుటుంబ ప్రార్ధనలు, సంఘసహవాస ప్రార్ధనలు, క్రైస్తవ మిషనరీలతో ఆ కుటుంబానికి ఉన్న ఆధ్యాత్మిక అనుబంధాన్ని బట్టి కొండారెడ్డి గారిపై బాల్యం నుండే మంచి ప్రభావాన్ని చూపాయి.

కుటుంబములో పెద్ద కుమారుడైన పెద్ద కొండారెడ్డి గారు కుటుంబ బాధ్యతల విషయంలో తండ్రికి తగినంత సహకారిగా లేకపోవడం వలన వారి తరువాత కుమారుడు చిన్న కొండారెడ్డిగారు తండ్రితో పాటు కుటుంబ బాధ్యతలను, కాంట్రాక్టు పనులు, వ్యవసాయం చూసుకోవలసి వచ్చింది. తన చెల్లెళ్ళు, తమ్ముళ్ళు చదువులు, వివాహ తదితర బాధ్యతలన్నీ కొండారెడ్డి గారే వహించారు. కుటుంబ మంతటిలో మంచి విధేయత కలిగి తండ్రితో కలిసి నడిచినవాడుగా చిన్న కొండారెడ్డిగారి బాల్యం, యవ్వనం ఇలాగే గడిచిపోయింది.

రాజుపాలెం గ్రామం వాస్తవ్యులైన పెద్ద సుబ్బారెడ్డి కుమార్తె రాజమ్మగారితో 1932 సం॥ వారి స్వగ్రామమైన బలపనూరు గ్రామంలో పరిశుద్ధ వివాహం జరిగింది. ఉమ్మడి కుటుంబంలోకి కోడలుగా అడుగుపెట్టిన రాజమ్మ గారు ఎంతో ఒద్దికగా ఆడబిడ్డలతో, తోడికోడళ్ళతో, మరుదులతో ఎంతో అన్యోన్యంగా అందరి క్షేమాన్ని కోరుతూ కుటుంబ ప్రగతికోసం ఎంతో ప్రయాసపడినారు.

వీరి దాంపత్య జీవితాన్ని దేవుడు ఆశీర్వదించి ఆరుగురు కుమారులు, ఐదుమంది కుమార్తెలను అను గ్రహించారు. వారి సంతాన క్రమము కుమార్తెలు, కుమారుల పేర్లు. 1.సుశీల 2. వేదమణి 3. ఆనంద్‌రెడ్డి 4. ప్రకాశ్‌రెడ్డి 5. ప్రతాప్‌రెడ్డి 6. సుగుణ 7. సులోచన 8. శ్యామల 9. భాస్కర్ రెడ్డి 10. మనోహరరెడ్డి 11. జోసఫ్ రెడ్డి.

చిన్న కొండారెడ్డిగారి భార్య రాజమ్మగారు పూర్తిగా నిరక్ష్యరాస్యులైనప్పటికీ కుటుంబాన్ని ఎంతో నేర్పుతో, జ్ఞానవంతురాలు తన ఇంటిని కట్టేవిధంగా నడిపిస్తూ భర్తకు అన్ని పరిస్థితుల్లో సహచారిణిగా ఉంటూ, పిల్లలందర్నీ ఎంతో సంస్కారవంతులుగా, ఆధ్యాత్మికమైన వాతావరణంలో విద్యా వంతులుగా, ప్రయోజకులుగా పెంచి పెద్దచేశారు. తల్లి పెంపకమే తన బిడ్డలకు గొప్ప ఆశీర్వాదంగా పరిణమిం చింది. కుటుంబంలో కష్టాలు వాటిల్లినప్పుడు కలత చెందకుండా దేవుడిచ్చిన ధైర్యంతో కుటుంబ పురోగతికి సహాయకురాలై నిలిచింది. అలా 1949 సం॥ వరకు ఉమ్మడి కుటుంబంగా తమ స్వంత వ్యాపారాలు, కాంట్రాక్టు పనులు చేసుకుంటూ సాగిపోయారు.

వీరి తండ్రి వెంటకరెడ్డిగారు అప్పటికే గొప్ప పేరు కల్గిన కాంట్రాక్టరుగా ఆయా ప్రాంతాలలో నిర్మాణపనులు జరిగించేవారు. తండ్రిగారితో కలిసి పనిలో మెళుకువలు, మంచి నైపుణ్యాన్ని చిన్న కొండారెడ్డి గారు సంపాదించారు.

కాంట్రాక్ట్ పనులలో ఎంతో సమర్ధవంతంగా నాణ్యతలో రాజీలేకుండా జరిగించారు. క్లాస్ 1 కాంట్రాక్టర్‌గా ప్రభుత్వ గుర్తింపును పొందారు.

తన కాంట్రాక్ట్ పనులన్నీ పర్యవేక్షించే అధికారులు చూడకపోయినప్పటికి, దేవుని భయం కలిగి దేవుడు చూస్తున్నాడనే భావంతో ఎంతో నిజాయితీగా తన కివ్వబడిన కాంట్రాక్టు బాధ్యతలను స్పెసిఫికేషన్స్ ప్రకారం పూర్తి చేసేవారు. ధనలాభం కంటే గౌరవాభిమానాల కొరకు పని చేస్తున్నాను అని చెప్పేవారు.

తనకు ఎంతో పేరు ప్రఖ్యాతులు తెచ్చిన కాంట్రాక్టు రంగంలోనే ఊహించని సంక్షోభం ఎదుర్కోవలసి వచ్చింది. ఆ కారణాన ఆర్థికస్థితిగతులు అస్తవ్యస్తంగా మారిపోయాయి.

చిన్న కొండారెడ్డిగారి జీవితంలో అత్యంత సంక్షోభాత్మక సమస్య ఆయనను మానసికంగా కృంగదలకు లోనయ్యేటట్లు చేసింది. "కొండారెడ్డి ఒప్పుకున్న పని చేయలేకపోయాడు అనే అపఖ్యాతి నాకు రాకూడదు" అని ఆర్థికంగా కృంగిపోయినా, ఒప్పుకున్న పని కొనసాగించాడు. అందుకోసం అక్కడక్కడ కొంతమంది దగ్గర అప్పులు చేయాల్సి వచ్చింది. ఫలితంగా చిన్న కొండారెడ్డి గారు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో పడ్డారు.

ఈలాంటి క్లిష్ట పరిస్థితుల్లో వారి కుమారులు ఈ సంక్షోభాన్ని ఒక సవాలుగా తీసుకొని ఎంతో కష్టపడి దేవుని కృపను బట్టి, తన పట్టుదల, శ్రమతో ఈ సమస్యల నుండి, ఆర్థిక సంక్షోభం నుండి నెమ్మది నెమ్మదిగా కుటుంబాన్ని గట్టెక్కించారు.

చిన్న కొండారెడ్డి గారు హైందవ కుటుంబంలో జన్మించినా, చిన్న తనమునుండి తండ్రిగారైన వెంకటరెడ్డి గారు నిష్టగల హైందవమత జీవితంలో నుండి యేసుక్రీస్తును తన స్వంత రక్షకునిగా ఎంతో పరిశోధనాత్మకంగా తెలుసుకుని అంగీకరించిన విధానం చిన్న కొండారెడ్డిగారి జీవితంపై బలమైన ప్రభావాన్ని చూపింది. వీరి వివాహం అనంతరం భార్య రాజమ్మ (అచ్చెమ్మ గారు) హైందవ కుటుంబం నుండి వచ్చినప్పటికి క్రీస్తునందు విశ్వాసం గల మంచి గృహజీవితానికి దోహదపడింది.

కాంట్రాక్టరుగా వీరు ఎంత పనిభారం కలిగివున్నా బైబిలు చదవడం, ప్రార్థించడం, ఆదివారం క్రమం తప్పకుండా కుటుంబమంతా కలిసి సి.యస్.ఐ. చర్చి, పులివెందులకు ఆరాధనకు వెళ్ళేవారు.

పులివెందులలో మొట్టమొదటి క్రైస్తవ దేవాలయం నిర్మాణం ప్రారంభమైనప్పటికి కొన్ని ఆర్థిక కొరతలు కారణంగా అసంపూర్ణంగా ఉన్నప్పుడు అప్పటి సంఘగురువు రెవ. యాడికి సత్యాజోసఫ్‌గారు దేవాలయ నిర్మాణం పూర్తి చేయాడానికి అవసరమయ్యే ఆర్థిక సహాయాన్ని లండన్ మిషన్ సొసైటి నుండి తెప్పించి, మంచి పేరు కలిగిన కాంట్రాక్టరుగా ఉన్న వై.యస్. చిన్న కొండారెడ్డి గారికి ఆ రోజుల్లో రెండువేలు ఇచ్చి ఆలయ నిర్మాణపు పనులు పూర్తి చేయాలని ఓ బాధ్యత అప్పగించారు.

చిన్న కొండారెడ్డిగారు ఆ బాధ్యతను ఎంతో సంతోషంతో స్వీకరించి ఆలయకప్పునకు అవసరమైన కలప దూలముల కోసం బలర్షా ప్రాంతానికి వారే స్వయంగా వెళ్ళి మేలైన, నాణ్యతలో ఉన్న కలప దూలములను అంత దూరము నుండి తీసుకొచ్చి త్వరిత గతిన ఆ ఆలయ నిర్మాణమును పూర్తిచేసి తనకిచ్చిన రెండువేలలో కేవలం పదిహేనువందలకే పనంతా పూర్తిచేసి మిగిలిన అయిదు వందలు రెవ.యాడికి సత్య జోసఫ్ అయ్యగారికి నమ్మకంగా అప్ప చెప్పడం జరిగింది. ఆయనకు అప్పగించిన సంఘ బాధ్యతలను ఎంతో అంకిత భావంతో, దేవుని పట్ల వారికున్న ఆరాధన భావంతో, నమ్మకంగా వ్యవహరించిన ఒక మంచి క్రైస్తవ విశ్వాసి.

పరిశుద్ధ గ్రంథ పఠన వీరికెంతో ఇష్టం. వాక్యాన్ని బాగా చదివి, అర్థం చేసుకున్న తరువాత సంఘ ఆరాధనలో సైతం ఎంతో చక్కగా బోధించేవారు. నెమ్మదిగా ప్రతి ఆదివారం వీరు కొంత సేపు సంఘంలో వాక్య పరిచర్య చేసేవారు. వయస్సులో పెద్దవారైనా, మందిరంలో ఎంతో తగ్గించుకుని సంఘములో అందరితోపాటు క్రింద కూర్చొని సంఘ ఆరాధనలో పాల్గొనేవారు. **(సశేషం)**

సాక్ష్యము

# ఆల్ఫా ఓమెగా

బి.ఎ.విజయం, బేస్తవారిపేట.

అలాగే సాయంకాలం నిద్రించే ముందు బోర్డింగ్ పిల్లలు పాడే "ఈ సాయంకాలమున ఏసుప్రభో వేడెదము – నీ సుదయా రసమొల్క నిత్యంబు మము గావు" (ఆం.కీ. 53) అని పాడేపాట, భోజన సమయంలో పాడే "దేవా ఈ ఆహారమున్ దీవించుమీ దయన్ – నీ విచ్చినందుకై ప్రభో నీకే వందనముల్" అనే పాటలు ఈ రోజుకు కూడా ఆ కాంపౌండు లోనికి వెళ్తే ఇప్పటికి కూడా ఎవరో పాడుతున్న ట్లుగా తియ్యని అనుభూతి మనసును ఉత్తేజపరుస్తుండగ పాత జ్ఞాపకాలన్నీ గుర్తుకొస్తూ ఉంటాయి.

ప్రతిరోజు ఉదయం పాఠశాల ప్రారంభానికి ముందు విద్యార్థినీ విద్యార్థులందరు ప్రార్థించుకొని తరువాత తమ తమ తరగతి గదులకు వెళ్ళటం సాంప్రదాయం. ఈ ప్రార్ధనా కార్యక్రమానికి ఇటు దొరగారితో పాటు ఉపాధ్యాయ బృందమంతా ఉదయం ఎనిమిది గంటలకే చర్చిలోనికి రాగానే అటు నైరుతి మూలనుండి రెండువందలమంది బోర్డింగ్ బాలికలు ఉత్తరం వైపునుండి రెండువందల యాభై మంది బాలురు, పశ్చిమము నుండి వందమంది టీచర్లు ట్రైనింగు పొందుచున్న యువకులు మూడు వరుసల్లో చీమల బారుల్లాగ పూర్తి క్రమశిక్షణతో నిశ్శబ్దంగా చర్చి వైపు నడచి వస్తూ ఉన్న ఆదృశ్యం గుర్తుకు వచ్చినప్పుడంకా కళ్ళు చమర్చక మానవు. భగవంకుడా! చనిపోయే లోపల మళ్ళీ ఒక్కసారి ఆ దృశ్యాన్ని చూచే భాగ్యాన్ని ప్రసాదించు స్వామీ అని బిగ్గరగా అరవాలనిపిస్తుంది. కానీ అది సాధ్యమా?

ఈ సందర్భంలో మరో విషయం గుర్తుకొస్తూ ఉంది. అవి నేను ఒంగోలు శర్మా కాలేజీలో ఇంటర్మీడియట్ చదువుచున్న రోజులు. అనగా 1956 – 1958 సంవత్సరా లప్పుడు ఒంగోలు క్లౌ మెమోరియల్ హాస్పిటల్ మంచి ఉన్నత స్థితిలో ఉంది. ఆ హాస్పిటల్ వారంతా కలిసి సంవత్సరంలో ఏదో ఒక ఆదివారాన్ని బహుశా ఫలానా ఆదివారము అని నిర్ధారణ ఏదైనా ఉందేమో నాకు తెలియదు కానీ ఒక ఆదివారాన్ని ఆస్పత్రి ఆదివారంగా (హాస్పిటల్ సండే) నిర్ధారించుకొని బహు ఘనంగా జరుపుకుండేవారు. ఆ రోజున ఆస్పత్రి సిబ్బంది అందరు వైద్యులు, నర్సులు, కాంపౌండర్లు ఇంకా ఆస్పత్రిలో పనిచేసే చిన్నా, పెద్దా ఉద్యోగులందరు తెల్లని దుస్తులు ధరించి ఆస్పత్రినుండి జువెట్ మెమోరియల్ చర్చి వరకు రోడ్డుకు ఇరువైపులా నడుస్తూ "పరమ వైద్యుడా భారతీయుల వ్యాధిబాధలు బాపుమా – పరులకుపచారం బొనర్చుట పరమ విధియని చూపుమా" (ఆం.కీ.599) అనే పాట పాడుకుంటూ వస్తూ ఉంటే సాక్షాత్తు దేవదూతలు దివి నుండి వస్తున్నట్లుగా అనిపించేది. ఆ దృశ్యాన్ని చూచే భాగ్యాన్ని దక్కించుకు నేందుకై ఉదయం ఎనిమిది గంటల నుండే ఒంగోలు స్థానికులే కాదు వారితో పాటు ఇరుగు పొరుగు గ్రామాలనుండి కూడా ప్రజలు వచ్చి ఆ దృశ్యాన్ని చూచి తరించిపోయేవారు. ఈ తరం వారికి అలాంటి అపూర్వ అవకాసం లేనట్లే. అలాంటి అరుదైన భాగ్యం నాకు దక్కటం నిజంగా నా అదృష్టం సదరు ఆదివారం ఆస్పత్రి సిబ్బందే కాదు గాని ఆరాధనకు వచ్చిన ప్రతి వ్యక్తి స్త్రీ గానీ పురుషుడు గానీ చివరకు ఫాదరుగారితో సహా అందరు తెల్లని వస్త్రములు ధరించి చర్చిలో ఆరాధిస్తూ ఉన్న దృశ్యాన్ని మరణం తప్ప మరేది మన స్మృతి పదం నుండి దూరం చెయ్యలేదు.

ఈ శతాబ్ధపు ఆరంభంలో బేస్తవారిపేట ఒక చిన్న కుగ్రామమే. ఆ స్థాయినుండి మండల స్థాయికి ఎదగడానికి దాదాపు 70 సంవత్సరాలు పట్టింది. అయినప్పటికి ఆనాటికీ ఈనాటికీ బేస్తవారిపేట ఏ స్థాయిలో ఉన్నప్పటికీ విద్యారంగా నికి మాత్రం అమూల్యమైన సేవలు అందిస్తూనే ఉంది. అప్పట్లోనే అనగా 1932 సంవత్సరం ప్రారంభంలోనే ఎ.బి.యం. కాంపౌండులో స్థాపించిన మూడు విద్యాసంస్థలు

ఏవనగా :– 1. ఎ.బి.యం. ప్రైమరీ పాఠశాల

2. ఎ.బి.యం. హైయ్యర్ ఎలిమెంటరీ పాఠశాల

3. ఎ.బి.యం. రూరల్ కమ్యూనిటీ టీచరు ట్రైనింగు పాఠశాల

**ఎ.బి.యం. ప్రైమరీ పాఠశాల:–** ఎ.బి.యం. బోర్డింగులో నివశిస్తూ ఉన్న 10–15 సంవత్సరాల వయస్సు కలిగివున్న బాలబాలికలకు 1 నుండి 5వ తరగతి వరకు ఉచితంగా భోజనం పెట్టి విద్య నేర్పించేవారు. అప్పట్లో ఈ పాఠశాల తప్ప వేరే ఎక్కడా ఏ పాఠశాలలు లేవు. బేస్తవారిపేటలో నివశించే అన్ని వర్గాల వారు ఎక్కువ శాతం మంది అక్షర అభ్యాసము చేసింది ఈ పాఠశాలలోనే. వారే కాదు చుట్టు ఉన్న అనేక గ్రమస్థులకు అక్షరబీజం నాటింది కూడా ఈ పాఠశాలే. అలాంటి వారందరు చనిపోయి ఉండవచ్చు. కానీ వారి మనుమల సంతానం మాత్రం ఈ పాఠశాలను గుర్తుచేసుకుంటూనే ఉంటారు. ఈ పాఠశాలలో చదివిన విద్యార్థినీ విద్యార్థుల సంఖ్య పాతికవేలకు మించి ఉంటుందని నిస్సందేహంగా చెప్పవచ్చు. ఇక వారి సంతానాలు లక్షల్లో ఉండవచ్చు. ఆనాటి మా గురువులందరు గుర్తుకొస్తున్నారు. వాళ్ళందరిని మళ్ళీ ఒక్కసారి జ్ఞాపకం చేసుకోవడం నిజంగా ఆశీర్వాదకరమే! కానీ వారందరి గురించి వ్రాయాలంటే మహాగ్రంథమే అవుతుంది. అందుకే అప్పటి ప్రధానోపాధ్యాయులైన శ్రీ గుర్రం ఐజయ్య గారితో పాటు నాకు విద్యనేర్పిన గురువు లందరికి శిరస్సు వంచి నమస్కరిస్తూ ఉన్నాను.

రెండవదిగా అదే కాంపౌండులో ఉన్న ఎ.బి.యం. హైయ్యర్ ఎలిమెంటరీ పాఠశాల. ఈ పాఠశాలలో 6,7,8 తరగతులు మాత్రమే బోధించే వారు. ప్రక్కనే ఉన్న ఎ.బి.యం. ప్రైమరీ పాఠశాలలో ఐదవ తరగతి పూర్తి చేసిన వారందరు ఈ పాఠశాలలో చేరి ఆరవ తరగతి చదవటం ప్రారంభిస్తారు. వారే కాక చుట్టుప్రక్కల గ్రామాల నుండి రోజూ వచ్చి చదివే పిల్లలతో ఈ పాఠశాల ఎప్పుడూ కిటకిట లాడుతూ ఉంటుంది. ఈ పాఠశాల ప్రధానోపాధ్యులు గారైన శ్రీ దాదెపోగు అబ్రహాంగారు నిత్యకృషీవలుడు. పాఠశాల అభివృద్ధే ఆయన ధ్యేయం. అప్పట్లో బేస్తవారిపేట కర్నూలు జిల్లాలో అనగా రాయలసీమలో ఉండి బాగా వెనుకబడిన ప్రాంతంగా ఉండటం వలన ఇక్కడి ప్రజల విద్యపట్ల ఎక్కువ శ్రద్ధాసక్తులు కనపర్చేవారు కారు. కనుకనే వారు విద్యాభ్యాసం ప్రారంభించే నాటికే వారి వయసు పది సంవత్సరములు దాటి ఉంటాయి. ఇక్కడ మాకు ఒక ఉపాధ్యాయుడు ఉన్నాడు. ఆయన పేరు శ్రీ కర్రా జార్జిగారు. ఆయనగారు ఏ పాఠశాలలో అ,ఆ,లు దిద్దాడో అదే పాఠశాలకు అనగా ఎ.బి.యం.ప్రైమరీ పాఠశాలకే ప్రధానోపాధ్యాయులయ్యారు. అందువలన అప్పట్లో ఈ హైయ్యర్ ఎలిమెంటరీ చదువు పూర్తి అయ్యేసరికి విద్యార్థుల వయసు దాదాపు ఇరవైసంవత్సరములు. కొన్ని సందర్భాలలో ఇరవై సంవత్సరాలు కూడా దాటి ఉండవచ్చును.

ఎ.బి.యం.ప్రైమరీ స్కూలు చదువు, ఎ.బి.యం. హైయ్యర్ ఎలిమెంటరీ స్కూలు చదువు పూర్తి చేసిన పిదప ఉపయోగపడేది ఆ ప్రక్కనే ఉన్న ఎ.బి.యం. రూరల్ కమ్యూనిటీ టీచర్సు ట్రైనింగు స్కూలు. ఈ మూడు స్కూళ్ళు ఒకే కాంపౌండులో ఒకదాని ప్రక్కన మరొకటి ఉండటం వలన ఇక్కడే విద్యాభ్యాసం ప్రారంభించిన బాలుడు లేక బాలిక చివరకు ఉపాధ్యాయులుగా ఎదిగి సంపూర్ణ వ్యక్తిగా సమాజంలో అడుగుపెడతారు. ఎలిమెంటరీ స్కూలుకు చర్చికి మధ్యలో ఉన్న పెద్ద భవంతే ఈ ట్రైనింగు స్కూలు. చతురస్రాకారము కలిగిన ఈ బిల్డింగుకు ముందు పదిహేను అడుగుల ఎత్తైన ఒక పెద్ద ఇనుపగేటు, మూడు వైపులా కలసి ఏడు తరగతి గదులు, ఆఫీసుగది, విశాలమైన ఒక పెద్ద మీటింగు హాలు. ఇది ఆ స్కూలు స్వరూపము. అంతే కాకుండా ప్రతి తరగతి గదిలో సుమారు పంద్రెండు అడుగుల పొడవు, ఐదు అడుగుల వెడల్పు కలిగిన నల్లబోర్డులు గదికి ముందు వెనుక నాలుగు అడుగుల ఎత్తులో ఎప్పుడు వేశారో, ఎవరు వేశారో తెలియదు కానీ ఈనాటికీ మళ్ళీ ఏ రంగు వేయకుండా ఎలాంటి రిపేర్లు లేకుండా నున్నగా ఎంత అందంగా వ్రాస్తాయో చెప్పలేను. ఇక్కడ పనిచేసిన ఉపాధ్యాయులు గానీ, టీచరు ట్రైనింగు పొందిన వారు కానీ ఈ విషయములో నాతో తప్పక

**తరువాయి భాగం 19 వ పేజిలో**

# సువార్తలలోని యేసు కథ



ఈ సంఘటనలన్నీ ముగిసిన తర్వాత ప్రభువు యెరూషలేము విడిచి యోర్దాను అవతల ఉన్న బేతనియకు వెళ్ళిపోయాడు. యెరూషలేములో ఆయనను రాళ్ళతో కొట్టాలని చేసిన ప్రయత్నము విఫలమైన తర్వాత ఆయన శత్రువులకు విపరీతమైన ద్వేషము పెరిగిపోయింది. ఇప్పుడు యూదయలోని, గలిలయలోని కొన్ని ప్రాంతాలలోను ఆయన సేవకు అన్ని దారులు మూతపడినాయి. ఇంక ముందున్న నెలలు గడవడానికి సేవకై ఒకే ఒక ప్రదేశము మిగిలిపోయింది. అదే "పెరియ" యోర్దానుకు అవతల ఉన్న ప్రదేశము. ఆ ప్రాంతాన్ని కూడలిగా చేసుకుని చుట్టుప్రక్కల సేవ ప్రారంభించాడు. చుట్టుప్రక్కల నివశించే వారంతా అన్యజనులే. ఆ ప్రాంతములోనే ఆయన సేవ ప్రారంభించినది. అక్కడే ఆయన తన మొదటి శిష్యులను ఏర్పాటు చేసుకునినది. యెరుషలేముకు దూరంగా ఉన్నందున కొంత నెమ్మది ఉన్నది. అక్కడి వారంతా యేసు చేసిన ప్రసంగాలకు, స్వస్థతలకు బహు సంతోషించారు. ఇక్కడనే బాప్తీస్మమిచ్చు యోహాను సేవచేశాడు. అయితే ఇటువంటి అద్భుతాలు, సూచనక్రియలు చేయలేదు. అనేకులు ఆయన వద్దకు వచ్చారు. వాళ్ళు యోహాను ఏమహాత్యం చెయ్యలేదు. కాని ఈయన్ని గురించి అతను చెప్పిన ప్రతి విషయం నిజం అని పరస్పరం మాట్లాడుకున్నారు. అక్కడ అనేకులు యేసును విశ్వసించారు.

ఒకరోజు ఆయన మార్త, మరియల ఇంటికి బయలుదేరాడు. మార్గమధ్యలో ఎవరో ఆయన వద్దకు వచ్చి – ప్రభో! కొద్దిమంది మాత్రమే రక్షించబడుతారా? అని అడిగాడు. అతన ఉద్దేశ్యం ఏమిటో, అతనెవరో మనకు తెలియబడలేదు. అయితే ప్రభువు అతనికి మాత్రమే కాకుండా అక్కడ ఉన్నవారందరిని ఉద్దేశించి –

"దేవుని రాజ్యానికి ఉన్నద్వారం ఇరుకైనది. ఆ ద్వారం ద్వారా ప్రవేశించటానికి గట్టి ప్రయత్నం చెయ్యండి. అనేకులు ఆ ద్వారం ద్వారా ప్రవేశించటానికి ప్రయత్నం చేస్తారు. కాని ప్రవేశించలేరు. సరియైన సమయములో ప్రవేశించటానికి తన శక్తినంతా ఉపయోగించి ప్రయత్నించినా ఎదుటనే ఇంటి యజమాని వచ్చి తాళం వేస్తాడు. మీరు బయట నిలబడి తలుపు తెరవండి అని వేడుకుంటారు. కానీ ఆయన మీరెవరో, ఏ ఊరినుండి వచ్చారో నాకు తెలియదు. ఇక్కడ నుండి వెళ్ళండి. మీరంతా దుర్మార్గులు అంటారు.

మీరు అబ్రాహాము ఇస్సాకు యాకోబులను ఇతర ప్రవక్తలను చూస్తారు. మిమ్మల్ని బయట పారవేసినందుకు దుఃఖిస్తారు. బాధను అనుభవిస్తారు. ప్రజలు ఉత్తర దక్షిణాలనుండి తూర్పు పడమరలనుండి దేవుని రాజ్యంలో జరుగుతున్న విందుకు వచ్చి తమ తమ స్థానాల్లో కూర్చుంటారు. ఇప్పుడు మొదటి స్థానంలో ఉన్నవాళ్లు అక్కడ చివరి స్థానాల్లో కూర్చుంటారు" అని అన్నాడు.

అప్పుడు కొందరు పరిసయ్యులు యేసునొద్దకు వచ్చి "ఈ ప్రాంతం విడిచి ఎక్కడికయినా వెళ్ళు. ఎందుకంటే హేరోదు నిన్ను చంపాలనుకుంటున్నాడు" అన్నారు. అందుకు ఆయన "ఈరోజు, రేపు ప్రజలకు నయం చేస్తాను. దెయ్యాల్ని వదిలిస్తాను. మూడవరోజు నేను చెయ్యవలసిన కార్యం ముగుస్తుంది. వెళ్ళి ఈ విషయం ఆ గుంట నక్కకి చెప్పండి. ప్రవక్త అయిన వాడు యెరూషలేము బయట మరణించకూడదు కదా!

యెరూషలేమా! యెరూషలేమా! నీ ప్రవక్తలను చంపుచున్నారు. దేవుడు పంపిన ప్రచారకుల్ని రాళ్ళతో కొడుతున్నారు. కోడి తన పిల్లల్ని రక్షించటానికి రెక్కల క్రిందకు చేర్చుకొనునట్లు నీ ప్రజలను నా దగ్గరకు చేర్చుకోవాలని ఎన్నోసార్లు అనిపించింది. కానీ నీవు రావటానికి అంగీకరించలేదు.

నీ ఇల్లు పాడవుతుంది. ప్రభువు పేరిట వచ్చిన వాడు ధన్యుడు అని నీవు ఎరిగేవరకు నీవు నన్ను చూడవు.

(సశేషం)

## THE REAL INDEPENDENCE - FREEDOM'S CALL

years ago on the 15th of August, 1947, India became independent. On that day, the nation became free from foreign rule, free to shape its own destiny, and free to work for it as it thought fit. We celebrate Independence Day with the hoisting of our tri - colour flag and singing of the National Anthem, with speeches, processions, pageantry and other things which seek to establish our oneness in the face of disparate diversity. But these celebrations with 'harp and cymbal' would be meaningless and incomplete if they do not realise what freedom really means to our country and countrymen as a whole.

Dr. M. Ebel
EX-Vice chancellor
Chennai

---

### బైబిలులో ముఖ్యమైన ఉపవాసం చేసిన ప్రముఖులు

**1.** నలభై (40) రోజుల ఉపవాసము
మోషే , ఎలీషా , యేసుప్రభువు

**2.** పద్నాలుగు (14) రోజుల ఉపవాసము
పరిశుద్ధ పౌలు

**3.** ఏడు (7) రోజుల ఉపవాసము
దావీదు

**4.** మూడు (3) రోజుల ఉపవాసము
ఎస్తేరు , సౌలు

**5.** ఒక్క (1) రోజు ఉపవాసము
యెహోషాపాతు

**సేకరణ**
డి. అబ్రహాం శామ్యూల్ శర్మ
రిటైర్డ్ డిప్యూటీ చీఫ్ కంట్రోలర్ (రైల్వేస్)
నిడుబ్రోలు




**ప్రసంగములు పత్రికలో ప్రచురణ కొరకు పంపవద్దు**

# కారు బాంబుతో క్రైస్తవుని హత్య

జూలై, 5 : ఇరాక్‌లోని మొసూల్ పట్టణంలో బెహ్నామ్ సబ్‌టి అనే క్రైస్తవుడు ప్రయాణిస్తున్న కారులో పెట్టబడిన బాంబు విస్ఫోటనంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు.

స్థానికులు అందించిన వివరాల ప్రకారం బెహ్నామ్ క్రైస్తవునిగా మారినందువలనే ఇతని హత్య చేశారని తెలియపరుస్తున్నారు. ఆ ప్రాంతంలో అల్పసంఖ్యలో ఉన్న క్రైస్తవులు దిన దినము బెదిరింపులకు గురౌతున్నారని తెలియవచ్చింది.

బెహ్నామ్‌కు భార్య , ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఇరాక్‌లో క్రైస్తవుల సంఖ్య దేశ జనాభాలో మూడు శాతం మాత్రమే. 2003 నుండి ఇరాక్‌లోని చర్చిలు, క్రైస్తవ నాయకులు, వ్యాపారస్తులనే గురిగా తీవ్రవాదులు దాడులు ప్రారంభించారు.

# చైనాలో పాస్టర్ విడుదల

చైనా : చైనాలోని గ్వాంగ్‌డాంగ్ ప్రాంతంలో మే నెలలో జూన్ 13
అరెస్ట్ చేసిన పాస్టర్ వాంగ్‌ను ఒక నెల తరువాత బెయిల్‌పై విడుదల చేశారు. జన జీవనానికి విఘాతం కలిగించే విధంగా గుంపును చేరదీశాడనే నేరంపై వాంగ్‌ను అరెస్ట్ చేశారు.

క్రైస్తవ్యం ప్రచారం చేస్తున్నందున వేర్వేరు తప్పుడు కేసులతో లియాంగెరెన్ చర్చ్ పాస్టర్ అయిన వాంగ్‌ను శిక్ష విధించాలని చూస్తున్నట్లు తెలియవచ్చింది.

వాంగ్ ఇంటిలో జరుగుతున్న ప్రార్థనలకు కూడ అధికారులు అవాంతరాలు కలిగించినట్లు తెలియవచ్చింది.

ప్రస్తుతం పాస్టర్ వాంగ్ బెయిల్ పై విడుదలయ్యారు.

# బెంగుళూరులో పాస్టర్స్ పై దాడి

జూన్ 23, కర్నాటక :- కర్నాటక ప్రధాన నగరమైన బెంగుళూరులో మరోసారి మత మౌఢ్యం ధరించిన మత ఛాందసవాదులు పాస్టర్స్‌పై దాడి చేశారు.

అసెంబ్లీ ఆఫ్ గాడ్ పాస్టర్స్ అయిన షిజు కురియోకోస్ మరియు జయన్ అనే వీరు ప్రార్థనలు ముగించుకొని బయటకు వచ్చినప్పుడు గుర్తు తెలియని దుండగులు ఇనుప రాడ్లతో దాడి చేసి పారిపోయారు. తీవ్రంగా గాయపడిన వారిని హాస్పిటల్‌లో చేర్పించారు.

# North East West South వార్తలు

## కేరళలో క్రైస్తవ ప్రొఫెసర్ చెయ్యి నరికివేత

జూలై 4, కేరళ : కేరళ రాష్ట్రంలోని తోడుపుజలోని న్యూమాన్స్ కాలేజి ప్రొఫెసర్ టి.జి.జోసఫ్ ఆదివారం చర్చికి వెళ్ళి తన కారులో కూర్చున్న సమయంలో గుర్తు తెలియని దుండగులు వ్యాన్‌లో వచ్చి దాడి చేసినట్లు తెలియవచ్చింది.

వివరాలలోకి వెళ్లితే న్యూమాన్స్ కాలేజి ప్రొఫెసర్ ఇచ్చిన ప్రశ్నా పత్రంలో ఇస్లాం మతభావాలు దెబ్బ తినేలా రెండు ప్రశ్నలు ఉన్నాయని కొందరు ముస్లిం విద్యార్థులు గొడవచేశారు. ప్రొఫెసర్ జోసఫ్‌ని ఉద్యోగంలోనుండి యాజమాన్యం తొలగించింది.

తాను ఏ దురుద్దేశంలో ప్రశ్నలు ఇవ్వలేదని పొరపాటున జరిగిందని ప్రొఫెసర్ క్షమాపణ కోరారు.

అయితే శాంతించని తాలిబన్ భావాలు కలిగిన ఇస్లామిక్ తీవ్రవాద గుంపు గతంలో ప్రొఫెసర్ జోసఫ్‌పై దాడి చేసింది.

ఈ పని చేసింది పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా అనే తీవ్రవాద గుంపుగా భావించారు.

అయితే జూలై 4న అనుకోని విధంగా ఇస్లామిక్ తాలిబన్ తరహా తీవ్రవాదులు ప్రొఫెసర్‌పై దాడి చేసి తీవ్రంగా గాయపరచి కుడిచెయ్యి మోచేతి క్రిందకు నరికివేశారు. గాయపడిన జోసఫ్ ప్రస్తుతం హాస్పిటల్‌లో కోలుకుంటున్నాడు.

## బిజెపి ఎమ్మెల్యేకు 7సం॥రాల జైలు శిక్ష

**భువనేశ్వర్, ఒరిస్సా :** ఒరిస్సా కంధమాల్‌లో క్రైస్తవులపై జరిగిన దాడుల్లో భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే మనోజ్ ప్రధాన్‌కు ఒక హత్యతో సంబంధం ఋజువు కావడంతో ఫాస్ట్‌ట్రాక్ కోర్టు తీర్పు వెలువరించింది.

వివరాల్లోనికి వెళితే జి.ఉదయగిరి నియోజక వర్గ ఎమ్మెల్యే మనోజ్ ప్రధాన్, అతని అనుచరుడు ప్రఫుల్ మాలిక్‌లను ఈ కేసులో దోషులుగా నిర్ధారించారు. 30సం॥రాల ఈ బిజెపి ఎమ్మెల్యే మీద మరో 5 కేసులు అదనంగా నమోదు చేయబడ్డాయి.

బిజెపి నేత లక్ష్మానంద సరస్వతిని మావోయిస్టులు హత్య చేసిన అనంతరం క్రైస్తవులపై జరిగిన దాడుల్లో ప్రధాన పాత్ర స్పష్టంగా ఉందని కోర్టు 7 సం॥రాల కారాగార శిక్ష విధించింది.